RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 03 సంచిక : 285 ఆదివారం 29 జూన్ 2025 పేజీలు : 8 వెల రూ. 1.00 epaper.manasakshi.in

## హిట్ టాక్‌లో కన్నప్ప మూవీ




## తెలుగు రాష్ట్రాల బిజెపి అధ్యక్షుల ఎన్నిక



నేడు నోటిఫికేషన్..రేపు నామినేషన్ జూలై1న అధ్యక్ష ఎన్నిక కార్యక్రమం

వివరాలు 2లో

## నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం

- అమిత్ షా చేతలు మీదుగా బోర్డుకు శ్రీకారం
- ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత బిజెపిదే
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్



వివరాలు 2లో

## మహాటీవీ ఛానల్‌పై దుండగుల దాడి



చంద్రబాబు, లోకేశ్ ఖండన



వివరాలు 2లో

# జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పిజెఆర్



- 2029లో నియోజకవర్గాల పునర్విభజన
- పిజెఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది
- కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం
- పిజెఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్‌మన సాక్షి 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని,

- మిగతా 2లో పేజీలో

# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు
జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్




గద్వాల,మన సాక్షి

పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు.

మిగతా 2లో

# అమృత్ స్కీమ్ కింద తాగునీరు పైప్‌లైన్ పనులు

- రూ.5,350 కోట్ల విలువైన పనులకు టెండర్లు ఆహ్వానం
- వీలైనంత త్వరగా లబ్దిదారులకు టిడ్కో ఇళ్లు
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు



అమరావతి,మన సాక్షి

: అమృత్ స్కీమ్ కింద తాగునీరు పైప్‌లైన్ పనులకు టెండర్లు పిలిచామని సీఎం చంద్రబాబు తెలిపారు. వారంలో రూ. 5,350 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలుస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. గుంటూరు, విశాఖపట్నంలో చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# పివి జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి

- ఆర్థిక సంస్కరణల పితామహుడిగా కొనియాడిన రేవంత్
- నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు

హైదరాబాద్‌మన సాక్షి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో



నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు

మిగతా 2లో

# మహాన్యూస్‌పై దాడి హేయమైన చర్య

దాడి ఘటనను తీవ్రంగా ఖండించిన సిఎం రేవంత్



హైదరాబాద్,మన సాక్షి

తెలుగు న్యూస్ టీవీ ఛానల్ 'మహాన్యూస్' హైదరాబాద్ ప్రధాన కార్యాలయంపై దుండగులు శనివారం దాడి చేశారు. కర్రలు, రాళ్లతో ఆఫీస్ మీద దాడి చేసి బిల్డింగ్ అద్దాలు, కార్ల అద్దాలు పగులగొట్టారు. కర్రలతో ఆఫీస్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మిగతా 2లో

# మహాటీవీ ఛానల్‌పై దుండగుల దాడి

హైదరాబాద్,జూన్28:తెలుగు న్యూస్ టీవీ ఛానల్ 'మహా న్యూస్' హైదరాబాద్ ప్రధాన కార్యాలయంపై దుండగులు దాడి చేశారు. కర్రలు, రాళ్లతో ఆఫీస్ మీద దాడి చేసి బిల్డింగ్ అద్దాలు, కార్ల అద్దాలు పగులగొట్టారు. కర్రలతో ఆఫీస్ లోకి చొరబడేందుకు ప్రయత్నించారు. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఘటనపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. పీ సీఎం చంద్రబాబు ఈ ఘటనపై సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఎక్స్‌లో స్పందించారు. ' హైదరాబాద్ మహా టీవీ హెడ్ ఆఫీసుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజావాణి వినిపించే మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగానే పరిగణించాలి. మహా టీవీపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కథనాలు,ప్రసారాల పట్ల అభ్యంతరాలు ఉంటే, తెలియజేయవచ్చు. వివరణ కోరవచ్చు, ఖండన అడగవచ్చు. ఇటువంటి దాడులు క్షమార్హం కాదు. మహా యాజమాన్యానికి సంఘీభావం తెలుపుతున్నాను.' అని చంద్రబాబు అన్నారు. మంత్రి నారా లోకేష్ కూడా మహాన్యూస్ పై దాడిని ఖండించారు. 'తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తున్నాను. హైదరాబాద్ లోని ఛానల్ కార్యాలయంపై దుండగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణం. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదు. బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదు. ప్రజలు, సమాజం దీన్ని ఆమోదించరు. మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు సంఘీభావం తెలుపుతున్నానని లోకేష్ అన్నారు.

## నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం

నిజామాబాద్,జూన్28(ఆ పసుపుబోర్డు సాధించడం, ఇక్కడే బోర్డు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం నిజామాబాద్ రైతుల విజయమని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. ఉదయం 11.25 గంటలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానశ్రయానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్ లోని కంటేశ్వర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2. 45 నుంచి 4 గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ బిజెపి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్రం ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని అర్వింద్ అన్నారు.

## తెలుగు రాష్ట్రాల బిజెపి అధ్యక్షుల ఎన్నిక

హైదరాబాద్,జూన్28:తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకే రోజు బీజేపీ అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల పక్రియ పూర్తి చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల అధికారి, ఎంపీ పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. పాకా సత్యనారాయణ మాట్లాడుతూ? 'అంతర్గత ప్రజాస్వామ్యం పాటిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ఆదివారం అధ్యక్ష ఎన్నిక నోటిఫికేషన్ జారీ అవుతుంది. 30న ఉదయం 11 నుంచి 1 వరకూ నామినేషన్ స్వీకరణ పక్రియ ఉంటుంది. 30న మధ్యాహ్నం 1 నుంచి 2 వరకూ నామినేషన్ల స్క్రూటినీ నిర్వహిస్తారు. సాయంత్రం 4 లోపు ఉపసంహరణకు గడువు. జూలై 1న అధ్యక్ష ప్రకటన, బాధ్యతల స్వీకరణ ఉంటుంది. జాతీయ కౌన్సిల్ పీసీ మోహన్ ఎన్నికల అబ్జర్వర్‌గా ఉంటారని చెప్పారు.

# అమృత్ స్కీమ్ కింద తాగునీరు పైప్‌లైన్ పనులు

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపల్, పురపాలక శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉండవల్లి నివాసంలో సమీక్షకు మంత్రి నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. నెల్లూరు, రాజమండ్రి ప్లాంట్లకు టెండర్లు పూర్తి అయ్యాయని చెప్పారు. కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతి ఎ÷-లాంట్లకు త్వరలో టెండర్లు పిలుస్తామని అన్నారు. మున్సిపాలిటీల్లో ఆధునిక యంత్రాల కొనుగోలుకు రూ.225 కోట్లు కేటాయించామని తెలిపారు. వీలైనంత త్వరగా లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. మున్సిపల్ శాఖలో అనేక అంశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రి నారాయణ తెలిపారు. టిడ్కో ఇళ్లను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనుల కోసం 2014 నుంచి 2019 మధ్య కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక నిధులను తీసుకువచ్చామని వెల్లడించారు మంత్రి నారాయణ. రూ.5800 కోట్లు నిధులు, రూ.3000 కోట్ల స్వచ్ఛభారత్ నిధులకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం వచ్చిందని మంత్రి నారాయణ గుర్తుచేశారు. గత జగన్ ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వకపోవడంతో మధ్యలోనే నిధులు నిలిచిపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ఇబ్బందులను పరిష్కరించి కేంద్రప్రభుత్వం నుంచి మళ్లీ నిధులు తీసుకువస్తున్నామని వివరించారు.

# జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పిజెఆర్‌దే

(మొదటి పేజీ తరువాయి)



కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు వంతెన నిర్మాణం చేపట్టింది. దీంతో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. దీనిని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు. ఆటోలు కూడా సిఎన్‌జి ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. ఎన్ కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

# పివి జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి



(మొదటి పేజీ తరువాయి)

వేం నరేందర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడదానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# మహాన్యూస్‌పై దాడి హేయమైన చర్య

అయితే ఈ ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. మీడియాపై దాడి హేయమైన చర్య అని అన్నారు.మీడియాపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సమర్థనీయం కాదని తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. మహాన్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య అని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ (ఓజీఐబఠ ఐబీపజీఙ ఉనీబీట) అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. పత్రికా విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా ఇలాంటి దాడులు జరగడం దురదృష్టకరమని చెప్పారు. మీడియా ప్రసారాలు, కథనాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని తెలియజేసేందుకు చట్టపరమైన మార్గాలు ఉన్నాయని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. మీడియా కార్యాలయాలపై దాడులు చేయడం సహించరానిదని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వాస్తవాలను ప్రజలకి వివరిస్తున్న మహాన్యూస్‌పై దాడి చేయడం అప్రజాస్వామికమని అన్నారు. మహాన్యూస్ ఛానల్‌పై జరిగిన ఈ దాడిని ప్రజాస్వామ్యవాద వాదులు అందరూ ఖండించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తులపై ప్రభుత్వం చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

## తాటికాయ గ్రామంలో అమానవీయం

మహిళను వివస్త్రను చేసి చిత్రహింసలు ఆలస్యంగా వెలుగు చూసిన ఘటనతో పోలీసుల విచారణ



హనుమకొండ,జూన్28: జిల్లాలో అత్యంత అమానవీయ ఘటన చోటు చేసుకుంది. ఓ మహిళను వివస్త్రను చేసి చిత్రవధ చేసిన ఘటన వెలుగు చూసింది. ధర్మసాగర్ మండలం తాటికాయలలో ఈ దారుణం జరిగింది. వివాహేతర సంబంధం పెట్టుకుందని ఓ మహిళను ఇనుప గ్రిల్స్ కట్టి, వివస్త్రను చేసి జననాంగాలపై జీడి పోసి చిత్రవధకు గురి చేశారు. తప్పు చేశామని క్షమించాలని వేడుకున్నా కూడా వినకుండా దాడి చేశారు. ఈ ఘటనపై సుమోటోగా కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.తాటికాయల గ్రామానికి చెందిన యువతితో మునుగు మండలం బోలోలుపల్లికి చెందిన రాజుకు పదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు సంతానం. అయితే ఇటీవల కాలంలో రాజు.. మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. పదిరోజుల క్రితం ఇద్దరు కలిసి గ్రామం నుంచి పారిపోయారు.

## ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్




భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారు... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జి కి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరఫున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రేన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నె÷-టటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నె÷-టటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నె÷-టటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య



గుర్రంపోడు జూన్ 28 మనసాక్షి
ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తున్నామని మండల విద్యాధికారి నోముల యాదగిరి అన్నారు. శనివారం గుర్రంపోడు మండలం జిన్నాయిచింత గ్రామంలో మూతబడిన పాఠశాలను స్థానిక ఉపాధ్యాయుల సహకారంతో ప్రారంభించిన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలకు నమ్మకంతో పంపించాలని ఆయన అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు నరసింహ రావు సొంత ఖర్చులతో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిర్మలా మేరీ, శశికళ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు భూతం తిరుపతి, సింగిల్ విండో డైరెక్టర్ అర్జున్ రావు, సుజాత, వల్కి మల్లేష్, రామలింగయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో




కంగ్టి, జూన్ 28, మన సాక్షి :
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని మండల విద్యాధికారి ఎండి. రహీమొద్దీన్ అన్నారు. శనివారం కంగ్టి మండల తుర్కవడగాం ఎంపీయుపిఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిసరాల పరిశీలించి, తరగతి గదులు పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, మెనూ, యూనిఫామ్, రకాల పంపిణీ తదితర అంశాలను పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించి వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయాలంటూ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్, సిఆర్పి రాజు, ఉపాధ్యాయులు అంజయ్య, శ్రీకాంత్, ప్రవీణ్, డేవిడ్, తదితరులు ఉన్నారు.

## చామలేడు పాఠశాలలో బ్యాగులు,పెన్నులు పంపిణి



గుర్రంపోడు:జూన్ 28 మన సాక్షి:
గుర్రంపోడు మండలం చామలేడు గ్రామానికి చెందిన సైంటిస్ట్ అన్నెపర్తి రాధాకృష్ణ శర్మ జ్ఞాపకార్థం శనివారం చామలేడు ప్రాథమిక పాఠశాలలో వారి సోదరుడు అన్నెపర్తి శివాజీ శర్మ విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,కంపాక్స్ బాక్స్ లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వారి సోదరుడు కీర్తిశేషులు సైంటిస్ట్ రాధాకృష్ణ శర్మ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ ప్రభుత్వం ఆధునిక వసతులు సమకూర్చిందని అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నోముల యాదగిరి,ఎస్.ఐ పసుపులేటి మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారం జగదీశ్వర్ రెడ్డి,ఉపాధ్యాయినులు లక్ష్మి,,పద్మ,మాజీ చైర్మన్ డీ శంకర్,గ్రామస్తులు ముడుసు పెద్ద మల్లయ్య, దోటి గణేష్,దాము యాలాద్రి,బొడ్డుపల్లి వేణు, వంగూరి రామచంద్రం,కట్ట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ మెడికల్ ట్రస్ట్ చైర్మన్ గా డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ఎన్నిక



సూర్యాపేట జూన్ 28 మనసాక్షి
పేదల డాక్టర్ గా పిలువబడుతున్న డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ సూర్యాపేట ఇండియన్ మెడికల్ ట్రస్ట్ చైర్మన్ గా శనివారం ఎన్నికయ్యారు. డాక్టర్. ఊర రామమూర్తి యాదవ్ గత 30 ఏండ్లు గా సూర్యాపేట లో హాస్పిటల్ నేల కల్పి ఎంతోమంది పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించి మన్నలు పొందుతున్నారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి గిరి దుర్గం అభివృద్ధి కమిటీ చైర్మెన్ గా సేవలు అందించడం తో పాటు మరొక శ్రీ కృష్ణ ట్రస్ట్ నేల కల్పి ప్రతి సంవత్సరం సుమారు 1500 మంది పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లను అందిస్తున్నారు. వీరి నియామకం పట్ల పలువురు మిత్రులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు...

## గెవితిమ్మరాయ స్వామి వారికిప్రత్యేకపూజలు



రామసముద్రం జూన్ 28
మనసాక్షి
అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని మోరు కొండపై వెలిసిన గెవితిమ్మరాయ స్వామి ఆలయం లో ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్ స్వామివారికి ఉదయం ఆలయ శుద్ధిచేసి పలు రకాల పుష్పములతో అలంకరణ చేసి అర్చనలు అభిషేకలు నిర్వహించి భక్తులకు దర్శన బాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు గోవిందా గోవిందా అంటూ నామస్మరణలతో మారి మ్రోగిన గెవితిమ్మరాయస్వామి ఆలయం. అలాగే మండల కేంద్రంలోని చెంబకూరు రోడ్డులో ఉన్న శనేశ్వరస్వామి ఆలయం లో పూజారి స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సేవా గుణం తోనే సంతృప్తి




శాలిగౌరారం జూన్ 28 మనసాక్షి సేవా గుణం అలవర్చుకొన్నపుడు సమాజం లో మంచి గుర్తింపు ఉంటు%శీ%దని లయన్స్ క్లబ్ రాష్ట్ర మల్టిపుల్ జి ఎస్ టి కోర్డినేటర్ లయన్ గోలి అమరేందర్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా శాలిగౌరారం లయన్స్ క్లబ్ 4 వ ఇన్స్టాలేషన్ కార్యక్రమం శాలిగౌరారం లోని సీఎంఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న లయన్ గోలి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం లోని శాలిగౌరారం లయన్స్ క్లబ్ గత మూడేళ్ళ లో పట్టణ ప్రాంతాలకు ధీటుగా పల్లెలో ఎన్నో సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహించి అన్ని వర్గాల ప్రజలకు ఎంతో చేరువకావడం అభినందనీయమన్నారు. ఇంకా ప్రజలకు, విద్యార్థులకు ఏమి కావాలో గుర్తించి వాటి పరిష్కారానికి లయన్ సభ్యులు ముందుకెళ్ళి కృషి చేయాలన్నారు. నేటి యువత, విద్యార్థులు చెడు మార్గం లో పయనించకుండా లయన్స్ క్లబ్ వారు అవగాహన సదస్సు లు ఏర్పాటు చేయాలని కోరారు. లయన్స్ క్లబ్ జిల్లా ఫాస్ట్ గవర్నర్లు అమృతపల్లి కోటేశ్వర్ రావు, డాక్టర్ యానాల మోహన్ రెడ్డిలు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ లో చేరిన ప్రతీ సభ్యుడు సేవా దృక్పదాన్ని పెంచుకొని సమాజ సేవకు పాటుపడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సేవలను విస్తృత పరచాలని కోరారు. లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు గా ఎన్నికైన గుజలాల్ శేఖర్ బాబు-రమణ, ప్రధాన కార్యదర్శి దామెర్ల శ్రీనివాస్, కోశాధికారి గుండు పరమేష్ ల తో గ్యాట్ టీమ్ ను కోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన కమిటీని పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో సెకండ్ జిల్లా గవర్నర్ కోడే సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి శివశంకర్ సింహాద్రి, చిలుకూరి రామకృష్ణ, ఆర్థిక కార్యదర్శి గట్టుపల్లి అశోక్ రెడ్డి, జి ఎం టి జిల్లా కోర్డినేటర్ గుడిపూరి వెంకటేశ్వర రావు, రీజన్ ఛైర్పర్సన్ కొండ సంతోష్, జోన్ ఛైర్ పర్సన్ బుడిగె శ్రీనివాసులు, కొండపల్లి లక్ష్మారెడ్డి, జిల్లా నాయకులు కందాల పాపిరెడ్డి, దేవరశెట్టి పెద్ద శ్రీనివాస్, నెమరుగోమ్ముల రామ్మోహన్ రావు, బాణాల రాంరెడ్డి, ఎర్ర శంబులింగారెడ్డి,ప్రోగ్రాం ఛైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్, మారం వేణుగోపాల్ రెడ్డి, మారడి చంద్రశేఖర్, గంట అంజిరెడ్డి,సీఎం రెడ్డి,సామంతపురి మురళీ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, కార్యదర్శి మారోజు వెంకటాచారి,కోశాధికారి వడ్లకొండ బిక్షం,రామడుగు వెంకట్రామ శర్మ,, వావిలాల రామలింగయ్య శర్మ, నిమ్మల ఆంజనేయులు, దునక వెంకన్న అశోకచారి తదితరులు పాల్గొన్నారు.

## పూరి జగన్నాథ రథ యాత్ర ను విజయ వంతం చేయండి



చింతపల్లి. జూలై 28 మనసాక్షి.. ఒరిస్సా రాష్ట్రంలో కున్నల పండగ గా నిర్వహించబోయే పూరి జగన్నాథ యాత్రను దిగ్విజయం చేసేందుకు జూలై 2న కూకట్ పల్లి ఇస్కాన్ టెంపుల్ వారి సౌజన్యంతో చింతపల్లి మండల కేంద్రం నుండి ప్రారంభించబోయే రథయాత్రను విజయవంతం చేయాలని చింతపల్లి శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం కమిటీ చైర్మన్ కొమిరి శెట్టి వెంకటయ్య, బిజెపి జిల్లా కార్యదర్శి చెన్న మోని రాములుపేర్కొన్నారు. శనివారం చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక శ్రీ రాజరాజేశ్వరి దేవస్థాన మందిరంలో పూరి జగన్నాథ రథయాత్ర పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రంలో జూలై మొదటి వారంలో పూరి జగన్నాథ స్వామి రథయాత్రలో భారతదేశం లోని వివిధ రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు పాల్గొంటారని వారు పేర్కొన్నారు. అందులో భాగంగా తెలంగాణలోని పలు జిల్లాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జూలై 2 న బుధవారం రోజు సాయంత్రం 4గంటలకు చింతపల్లి మండలం కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం నుండి ర దయాత్ర ప్రారంభమవుతుందని వారి పేర్కొన్నారు. 7 గంటలకు శ్రీకృష్ణ గోకులంలో భజన సంకీర్తనలు 8 గంటలకు సాయి సన్నిధిలో పాదయాత్ర ఉత్సవమూర్తులకు మంగళ హారతి ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరై పూరీ జగన్నాథ రదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ రథయాత్ర కమిటీ సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దామరగిద్ద విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్ సస్పెండ్

కంగ్టి , జూన్ 28, మన సాక్షి :-
సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం దామరగిద్ద విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఆపరేటర్‌గా పనిచేస్తున్న జంగం మాదయ్య స్వామిని సస్పెండ్ చేసినట్లు మండల విద్యుత్ ఏఈ శోభారాణి తెలిపారు. ఆపరేటర్ స్వామి మద్యం తాగి నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నాడని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దీంతో ఆపరేటర్‌ను ఉన్నతాధికారులకు సరెండర్ చేస్తూ సిఫారసు చేయగా, ఆయనను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారని ఆమె తెలిపారు.

## విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**



సూర్యాపేట జూన్ 28 మనసాక్షి
విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. శనివారం సూర్యాపేట పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆకస్మిక తనిఖీ లు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్టాక్ రూమ్ లో ఉన్న బియ్యం, అలాగే స్టాక్ రిజిస్టర్ వివరాలు పరిశీలించారు.
తదుపరి సూర్యాపేట పట్టణం లోని తాళ్లగడ్డ లో ఉన్న టి జీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ లో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంపు ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హెల్త్ చెకప్ జాగ్రత్తగా చేయాలని సూచించారు. అలాగే విద్యార్థులకి మధ్యాహ్న భోజనం లో భాగంగా వండిన అన్నం నాణ్యత, అలాగే స్టాక్ వివరాలు, కూరగాయలు పరిశీలించారు
ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయురాలు నాగరాణి, టి జీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ ప్రిన్సిపల్ విద్యాసాగర్, ఉపాధ్యాయులు యాదయ్య, వెంకటేశ్వర్లు,ఆర్ ఐ శ్రీధర్,జడ్పీ హెచ్ ఎస్ జూనియర్ అసిస్టెంట్లు సోమలక్ష్మి, ఫాతిమ సుల్తాన తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ల బృందాన్ని అభినందించిన కలెక్టర్



నల్లగొండ ,జూన్ 28 ,మన సాక్షి నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి 60 సంవత్సరాల మహిళ కడుపులో నుండి ఆరు కిలోల కణతిని తొలగించిన డాక్టర్ల బృందాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం ఆస్పత్రిలో శాలువాలతో సన్మానించి అభినందించారు. ఇటీవల ప్రభుత్వ ప్రధానా స్పత్రిలో ఒక డాక్టర్ల బృందం మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా , నిర్వహించగా మరో డాక్టర్ల బృందం 60 సంవత్సరాల వయసు కలిగిన మహిళకు శస్త్ర చికిత్స నిర్వహించి సుమారు 6 కిలోల కణతిని తొలగించడం జరిగింది. ఇందుకుగాను శనివారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఆడిటోరియంలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ల బృందంలోని డాక్టర్లు శ్రీకాంత్, నిఖిత, దివ్య, అనస్తేసియా డాక్టర్లు డాక్టర్ బద్రి నారాయణ, పరమేశ్వరి,సుధ, గిరి లను శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు.

# ప్రజా దర్బార్ లో చమర్తి జగన్మోహన్ రాజు



రామసముద్రం జూన్ 28 మనసాక్షి
అన్నమయ్య జిల్లా అమరావతి మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం లో రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు తో కలిసి ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాజంపేట టిడిపి పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ను ఏర్పాటు చేసి రాష్ట్ర అధ్యక్షుడు తో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన నాయకులను అందులో స్థానం కల్పించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరి బాధ్యత అనేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలియజేశారు.

# ప్రతిఒక్కరూ తమ పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి.



సూర్యాపేట జూన్ 28 మనసాక్షి
ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 25 వ వార్డులో మున్సిపాలిటీ నిర్వహించిన 100 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా వారు మాట్లాడారు. ప్రజలందరూ తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. వీధుల్లో సంచరించే పెంపుడు కుక్కలకు బెల్ట్లు వేసి, టీకాలు వేయించాల్సిన బాధ్యత యజమానులపై ఉందని తెలిపారు. మున్సిపాల్టీ సరఫరా చేస్తున్న మంచినీటి నమూనాలను టెస్టింగ్ చేయించినట్లు వివరించారు. నిరుపేద మహిళలకు స్వయం సహాయక సంఘాలపై అవగాహన కల్పించి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చొరవ తీసుకుంటున్నట్టు చెప్పారు. అలాగే చిరు వ్యాపారులు, దుకాణదారులకు స్ట్రీట్ వెండర్ సంఘాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తీసుకున్నట్టు వెల్లడించారు.వ్యాపార సంస్థలకు ట్రేడ్ లైసెన్స్ వసూలు చర్యలు కొనసాగిస్తున్నట్టు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో శిధిలావస్థలో ఉన్న భవనాలలో నివసిస్తున్న వారు ఖాళీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత,వార్డ్ ఆఫీసర్ భరత్, ఆర్పి లు నూకల విజయ,వెలుగు వాణి ,నాగరాణి వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల నాగరాజు,గుంటి సైదులు,యాట వెంకన్న,మామిడి సుధీర్,నూకల మనోజ్,పంగ సాయి,రాము,వార్డు పెద్దలు గరిగంటి నాగయ్య గారు,పసుపులేటి యాదగిరి గారు మహిళా నాయకులు మరియ వార్డు మహిళలు పాల్గొన్నారు.

# అక్రమ వడ్డీ వ్యాపారస్తుల పట్ల జిల్లా ప్రజలు జాగ్రత్త

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్.



నల్లగొండ ,జూన్ 28, మన సాక్షిజిల్లాలో రైతులను, అమాయక ప్రజలను టార్గెట్ చేసుకొని కొందరు మోసగాళ్లు షేర్ మార్కెట్లు, రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు అంటూ అధిక వడ్డీ ఇస్తామని ఆశ చూపి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అధిక వడ్డీ ఆశకు పోతే అసలుకే ఎసరు అవుతుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎవరైనా అమాయక ప్రజలను, రైతులను అధిక వడ్డీ ఇస్తామని మభ్యపెట్టీ వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో కొంత మంది ప్రజలు ఇండ్ల భూములు, వ్యవసాయ భూములు, మరియు బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి డబ్బులు తీసుకొచ్చి మరి అక్రమ వ్యాపారాలకు అధిక వడ్డీ ఆశకు డబ్బులు ఇస్తున్నారని వారు మొదటగా కొంత మొత్తంలో ఇస్తూ ఆశ చూపించి పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వగానే మోసాలకు గురి చేస్తారని అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సొంత చుట్టాలు,చుట్టూ పక్కన వాళ్ళను ఎంచుకొని మన మధ్యలో ఉంటూ ఎక్కడికి వెళ్ళడు మనవాడిలా నమ్మిస్తూ వ్యాపారాలు చేస్తున్నారు.అలాంటి వారి స్తోమతను గమనించి పెట్టుబడి పెట్టాలని సూచించారు.ఎవరైనా ఫైనాన్స్ వ్యాపారాలు ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుంటూ అధిక వడ్డీలను వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహించడం చట్టరీత్యా నేరం అని తెలియజేస్తూ, వడ్డీకి డబ్బులు ఇచ్చి దానికి బదులుగా భూమిని తమ పేర్లపై సేల్ డీడ్లను చేసుకోవడం చట్టరీత్యా నేరం అని పేర్కొన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో సైబర్ నేరాల పట్ల అనేక అవగాహన సదస్సులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేసిన, అధిక వడ్డీలు ఇస్తామని మభ్యపెట్టీ డబ్బులు వసూలు చేసిన అలాంటి వారి సంబంధిత పోలీసు స్టేషన్కు సమాచారం అందించాలనీ కోరారు.

# ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

## సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్

కేతేపల్లి, జూన్ 28, మనసాక్షి : గ్రామీణ ప్రాంత ప్రజలు,, విద్యార్థిని విద్యార్థులు చట్టాలపై కనీస అవగాహన పెంచుకోవాలని నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్ చెప్పారు కేతేపల్లి మండలంలోని రాయపురం గ్రామంలో సెంటాన్స్ జూనియర్ కళాశాల యందు మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జ్ మంజుల సూర్యవర్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,, ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలను నిర్మూలించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు బాధ్యతతో చదువుకొని భవిష్యత్తులో వారు మంచి స్థాయిలో రాణించి గ్రామానికి,, తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మార్గదర్శాల మార్గదర్శ కాల ప్రకారం సుప్రీంకోర్టు నుండి క్షేత్రస్థాయిలో ఉండే జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల వరకు నిరుపేదలకు ఉచిత న్యాయం పొందే అవకాశం ఉందని ఆమె వివరించారు. నిరుపేద వర్గాల ప్రజలు, సమాజంలోని పౌరులు చట్టాల పైన, కేసులపైన అవగాహన పెంచుకుంటే సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న నేరాల సంఖ్య తగ్గి శాంతియుత వాతావరణం ఏర్పడుతుందని అన్నారు




ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సి, కేతేపల్లి ఎస్సై యు సతీష్, న్యాయవాదులు బి ప్రకాశరావు, కె యాదగిరి, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# జూలై 9 న జరిగే రవాణా కార్మికుల సమ్మె లో పాల్గొనాలి.

## ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్



సూర్యాపేట జూన్ 28 మనసాక్షి జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు జూలై 9 దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె లో రోడ్ రవాణా కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా ఆల్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ %ഥ% వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుభందం )జిల్లా కార్యదర్శి యం. రాంబాబు కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో వర్కర్స్ యూనియన్ సమావేశం సట్టు యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడు తూ కేంద్రం లోని బీజేపీ అనుసరిస్తుతున్న విధానాల ఫలితంగా రవాణా రంగం, రవాణా కార్మికులు నిత్యం అనేక సమస్య లతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొత్తగా తీసుక వస్తున్న లేబర్ కోడ్ ల వలన ట్రాన్స్ పోర్ట్ కార్మికులు వాహనాలు నడిపే పరిస్థితి లేదన్నారు. రోడ్డు ప్రమాధాలకు డ్రైవర్లనే బాద్యుల ను చేసి శిక్షలు పెంచి,జరిమానాలు భారీగా వేసినంత ప్రమాదాలను నివారించటం ఆచరణ సాధ్యం కాదన్నారు. రోడ్ల విస్తరణ, రోడ్ల విభజన జరపాలని అన్నారు. రవాణా కార్మికులు వస్తురవాణా చేయటంలో, ప్రజలను గమ్యాలకు చేరవేయటం లో కీలక పాత్ర పోషిస్తూ అకాల మరణం సంభవిస్తే కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రవాణా కార్మికుల యెడల కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం గా జూలై 9జరిగే దేశ వ్యాపిత సమ్మె లో రవాణా కార్మికులు ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో జిల్లా ఉపాధ్యక్షులు వజ్జే సైదయ్య, సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, వెంకటేశ్వర్లు, లింగయ్య, సత్యము, కోటయ్య, శ్రీకాంత్, ఉపేందర్, రవి, సుధాకర్, లక్ష్మణ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు విధులు సమర్థవంతంగా నిర్వర్తిస్తే ఎక్కువ కేసులు పరిష్కారం

## బ్లూ కోట్స్ , కోర్టు డ్యూటీ విధులపై సిబ్బందికి శిక్షణ

సూర్యాపేట, జూన్ 28, మనసాక్షి: పోలీసు పని విభగాలపై నిరంతర శిక్షణ సిబ్బంది పనిలో సామర్ధ్యాన్ని పెంచుకోవడానికి ఉపయోగంగా ఉంటుందని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం లో పోలీస్ స్టేషన్ బ్లూ కోట్స్ సిబ్బందికి, కోర్ట్ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ఒకరోజు శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై, సంఘటనలపై త్వరితగతిన స్పందించి బాధితులకు, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం ద్వారా పోలీస్ శాఖ పై మరింత నమ్మకం పెరుగుతుందని అన్నారు. సిబ్బంది పారదర్శకంగా పనిచేస్తూ జవాబుదారితనంగా ఉండాలని, అధికారుల, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని కోరారు. పోలీసు పని విభాగాల నిర్వహణ, పనిలో సామర్థ్యం పెంపొందించడంలో భాగంగా సిబ్బందికి నిరంతర శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈశిక్షణను సద్వినియోగం చేసుకోవాలని విధుల నిర్వహణపై సలహాలు సూచనలు అందించారు. జిల్లాలో అన్ని పోలీసు స్టేషన్స్ లో బ్లూ కోట్స్ సిబ్బంది, కోర్టు డ్యూటీ సిబ్బంది పని చేస్తున్నారని,. డయల్ 100 ద్వారా ఫిర్యాదులు అందిన వెంటనే సంఘటన స్థలానికి చేసురుకోవడానికి బ్లూ కోట్స్ సిబ్బందికి డయల్ 100 సమాచారాన్ని నేరుగా చేరవేయడం జరుగుతుంద%అ%ఇ,వెంటనే సభందిత బ్లూ కోట్స్ సిబ్బంది త్వరిత గతిన సంఘటన స్థలానికి చేరుకుని, పరిస్థితిని అదుపులోకి తీసుకోవడం, అక్కడి పరిస్థితులను అధికారులకు చేరవేయడం చేయాలని అన్నారు. ఫిర్యాదుల నిర్వహణలో పారదర్శకంగా ఉండాలని, సమాచారాన్ని అనవసరంగా ఇతర వ్యక్తులకు ఇవ్వవద్దు అని ఆదేశించారు. కోర్టు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కోర్టు



పెండింగ్ కేసుల్లో పోలీస్ అధికారులకు కోర్టులకు సమన్వయంగా ఉంటూ సమర్థవంతంగా పనిచేయాలని, ప్రతి కేసు వివరాలను కోర్ట్ డ్యూటీ క్యాలెండర్ నందు, అంతర్జాలం నందు నమోదు చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసులు, ట్రయల్ కేసులు ఎప్పటికప్పటికీ పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐలతో మాట్లాడాలని అన్నారు. సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు అధునాతన టెక్నాలజీ వాడుతున్నారు, ప్రతిఒక్కరు శిక్షణను సద్వినియోగం చేసుకోని టెక్నాలజీ అధిపుచుకోవాలి తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం లో సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, బిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, ఐటి కోడ్ ఆర్ ఎస్ ఐ రాజశేఖర్, టెక్నికల్ సిబ్బంది, బ్లూ కోట్స్, కోర్టు డ్యూటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్



నల్లగొండ. జూన్ 28 మన సాక్షి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని డిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో జరిగిన నల్గొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు. సన్న బియ్యం పథకం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఒక్కరి కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలను దండుకుందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడం కల్లా అని ఎద్దేవ చేశారు. ఆ పార్టీ నేతల మాటలు ఎవరు నమ్మడం లేదని, ప్రజల విశ్వాసం కోల్పోయారని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను చూసి జీర్ణించుకోలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. బిజెపి మతతత్వం పేరుతో రాజకీయం చేస్తుందని ధ్వజమెత్తారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. అందుకు తనే ఉదాహరణ అంటూ చెప్పారు. టిపిసిసి నల్గొండ నియోజకవర్గ అబ్జర్వర్ నసిర్ అహ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పదవులు లభిస్తాయని తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకం కోసం దరఖాస్తులను స్వీకరించి సామాజిక న్యాయం పాటించి ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఒక్కొక్క మండలం నుంచి మూడు దరఖాస్తులను స్వీకరించి స్థానిక నాయకుల సమన్వయంతో ఎంపిక చేస్తామని తెలిపారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డికి డిసిసి అధ్యక్షుడు లేదా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేయగా సమావేశానికి వచ్చిన పార్టీ శ్రేణులంతా మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి,మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి,ప్రాంతీయ రవాణా శాఖ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు బషీర్ అహ్మద్,సంకు ధనలక్ష్మి పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జులై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్



శంకర్‌పల్లి: జూన్ 28: (మన సాక్షి): ఈ దేశ కుల వ్యవస్థలో అణగారిపోయిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం సామాజిక చైతన్యమై అంతిమంగా మహాజన సమూహంగా అన్ని కులాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ శంకర్‌పల్లి మండల ఇన్చార్జి కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ అన్నారు. మండలంలోని సంకేపల్లి గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావం అన్ని అణగారిన కులాల్లో సామాజిక చైతన్యానికి రగిలించిందని అన్నారు. ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి సంఘాల ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చాయని అన్నారు. వారికి కావాల్సినంత ప్రోత్సాహాన్ని సహకారాన్ని మందకృష్ణ మాదిగ అందించారు. జూలై 7న జరుగు ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని అన్ని గ్రామాల్లో అన్ని కులాల సమక్షంలో పెద్ద ఎత్తున జరుపుకోవాలని, ఉద్యమానికి సహకరించిన ప్రతి వ్యక్తికి కృతజ్ఞతగా సన్మానించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి దేశ్ పాండే శ్రీను, సంకెపల్లి గ్రామ అధ్యక్షులు భాను ప్రసాద్ పాల్గొన్నారు.

# ఉండ్రు గొండ దేవాలయ ప్రచార రథం ప్రారంభం



సూర్యాపేట జూన్ 28 మనసాక్షి

ప్రాచీన దేవాలయాల పరిరక్షణ సమిష్టి బాధ్యత అని ఆర్డిఓ వేణుమాధవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయం వద్ద నుండి చివ్వె% శే%ల మండలం ఉండ్రుగొండ లోని శ్రీ లక్ష్మీ సమేత హయగ్రీవ దేవాలయ అభివృద్ధి ప్రచార రథానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు చకిలం ఫణికుమార్ మాట్లాడుతూ గత కొంతకాలంగా దేవాలయ అభివృద్ధికి తన సొంత నిధులతో ఎంతో కృషి చేశానన్నారు. ఇప్పుడు ఉమ్మడి జిల్లాలో దేవాలయ అభివృద్ధి కోసం ప్రచార రథాన్ని పంపుతూ ప్రాచీన దేవాలయాల ప్రాముఖ్యతను తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. అభివృద్ధికి దాతలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో భక్తాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ కొత్త ఆంజనేయులు, అర్చకులు రామానుజాచార్యులు శ్రీధర్ ఆచార్యులు, భజన మందిరం చైర్మన్ రాచర్ల వెంకటేశ్వర్ రావు,కాకి మల్లారెడ్డి,లక్కరాజు రమేష్, చారి,బసవయ్య, ఫణి కుమార్ సతీమణి రమాదేవి, బానోతు కౌసల్య,గోలి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక.




నల్లగొండ, జూన్ 28, మన సాక్షి.

నల్లగొండ సర్కిల్ ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్స్ అసోసియేషన్, (టి ఆర్ డబ్ల్యు ఎస్ ఈ ఏ) నూతన కమిటీని శనివారం పానగల్ ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ,అధ్యక్షునిగా బి సంపత్ కుమార్, ఉపాధ్యక్షులుగా బి సిద్ధార్థ, కె నగేష్, ప్రధాన కార్యదర్శిగా చందోలు నాగబాబు ,జాయింట్ సెక్రటరీగా బి మణిదీప్ ,జాన్ ఫ్రైడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి నగేష్ , నేటి మౌనిక ,ట్రెజరర్ గా మహమ్మద్ షఫీ, టెక్నికల్ సెక్రటరీగా శ్రీ ప్రదీప్ రెడ్డి, సిహెచ్ చందనాలను ఎన్నుకున్నారు.

నూతన కమిటీని ఎస్సీ నాగేశ్వరరావు అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ నూతన కమిటీ ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విధులు నిర్వహించాలని సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు .అనంతరం నూతన కమిటీని ఘనంగా సన్మానించారు ,ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్, ఈ ఈ లు వంశీకృష్ణ, యాదయ్య ,అరుణారెడ్డి, శాంతకుమారి ,శ్రీనివాస్, డిప్యూటీ ఇంజనీర్ ఎండి ముజుబుద్దిన్ ,ఏ నరసింహ, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

# తిరునామాలంకరణలో ఆనందనిలయుడు దర్శనం



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 28 మనసాక్షి

అద్భుతాలంకరణలు కనులారా వీక్షించాలంటే ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయం తప్పక దర్శించాలి.ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరునికి నేటి శనివారం తులసీ దళాలపై తిరునామాలంకరణ. ఆనంద్ బాగ్ చౌవరస్తాలోని దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని అలంకారాలకు నిలయం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరునికి నేటి శనివారం తులసి దళాలతో పాటు తిరొక్క పూలతో అనన్యమైన అలంకరణ. ముఖ్యంగా స్వామి వారి చుట్టూ ఉన్న తులసి దళాలపై స్వామివారి ముందు అలంకరించిన తిరునామాలంకారణ, భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. శ్రీవారికి అలంకరణ అంటే మక్కు ఎక్కువ అని అందరికీ తెలుసు, కానీ ఇంత అద్భుతాలంకరణలు చేయించుకుంటున్న శ్రీవారిని కనులారా వీక్షించాలంటే ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోనే శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరుని దర్శించుకోవాలని భక్తులు అన్నారు. ఇంతటి అద్భుత అలంకారాలలో స్వామివారి దర్శన భాగ్యం కల్పిస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు, అలంకార బ్రహ్మ, ముడుంబై వెంకట రమణా చార్యులకి భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి, క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ భక్తబృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

## ఎక్సైజ్ ఎస్సై జబీఉల్లా



రామసముద్రం, జూన్ 28, మనసాక్షి

అన్నమయ్య జిల్లా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయ 2.0 కార్యక్రమంలో భాగంగా సారా రహిత ఆదర్శ గ్రామాలుగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎక్సైజ్ ఎస్సై జబీ ఉల్లా అన్నారు. శనివారం చెంబకూరు గ్రామ పంచాయితీ, దిన్నిమీద హరిజనవాడ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో నవోదయ 2.0 కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మదనపల్లి ఎక్సైజ్ ఎస్సై జబీవుల్లా మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి సమిష్టి కృషి అవసరమని తద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తు తో పాటు పెద్దవారు తాగుడికి బానిస కాకుండా కుటుంబాన్ని చక్కగా చూసుకుంటారని ప్రతి ఒక్కరూ నాటు సారాకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. అనంతరం దిన్నిమీద హరిజనవాడను సారా రహిత గ్రామంగా డిక్లేర్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, ప్రముఖ విద్యావేత్త సదుం రవి వీఆర్వో గౌరి, మహిళా పోలీస్ రేవతి, ఉపాధ్యాయులు,ప్రోహిబిషన్ సిబ్బంది, విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అతిసార వ్యాధి పై అవగాహన కార్యక్రమం



రామసముద్రం, జూన్ 28, మనసాక్షి :

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం లోని కేసీ పల్లె గ్రామ పంచాయతీ లోని వై. కుర ప్పల్లె గ్రామంలో అతిసార వ్యాధి నివారణ చర్యలపై సి హెచ్ ఓ జయరామ్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఓ ఆర్ ఎస్ ద్రవణాన్ని తయారు చేయు విధానం, ఓ ఆర్ ఎస్ వల్ల ఉపయోగాలు చేతులు పరిశుభ్రపరుచు విధానాల గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించారు. సి హెచ్ ఓ జయరామ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనం ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ జయరామ్, ఏ ఎన్ ఎం సుగుణమ్మ ఆశావర్కర్ లు మంజుల, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి శిక్షణను విజయవంతం చేసిన అందరికి ధన్యవాదాలు



సూర్యాపేట జూన్ 28 మనసాక్షిజిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఆదివాసి కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమ్మేళనం శిక్షణ తరగతులను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కోట్యానాయక్ భూక్య, చివ్వెంల మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్ లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 3రోజుల పాటు నిర్వహించిన ఆదివాసి కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమ్మేళనంలో ఉమ్మడి నల్లగొండలోని ప్రతి మండలం నుండి వచ్చిన ప్రతినిధులకు ఆదివాసి బంజారలు ఎదుర్కొంటున్న సమస్యలు, రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలు, రాజకీయ అంశాలపై ప్రొపెసర్లచే ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. ఇలాంటి శిక్షణ బంజార నాయకులు రాజకీయ ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ దేశానికి ఆదివాసి బంజారలే మూలవాసులని భావించిన కాంగ్రెస్ పార్టీ లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గుర్తించి వారిని చైతన్యం చేయాలని ప్రత్యేక కార్యచరణ రూపొందించి శిక్షణ తరగతులు నిర్వహించడం హర్షణీయమన్నారు. ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ అధ్యక్షతన మూడు రోజులు జరిగిన శిక్షణ శిబిరాని వసతి, భోజనంతో పాటు అన్ని రకాల వసతులు కల్పించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నాగమణి చత్రు నాయక్, మాజీ కౌన్సిలర్ ధారావత్ రవి నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా మహేందర్ నాయక్, ధారావత్ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు హేమాచల క్షేత్రంలో భక్త జనసందడి



మంగపేట, జూన్ 28 మన సాక్షి మంగపేట మండలం మల్లూరు గ్రామం పంచాయితీ పరిధిలోని గుట్టపై శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు వేలాదిగా తరలిరావడంతో ఆదివారం ఆలయ భక్తులు సందడి నేలకొంది. రాష్ట్రంలోని వివిధ సుదూర ప్రాంతాలతో పాటు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి సుమారు రెండు నుంచి మూడు వేల మంది వరకు భక్తులు తరలి వచ్చి ఆలయంలోని స్వయభు స్వామివారిని దర్శించుకున్నారు. ఆయ ప్రాంతంలో నుంచి భక్తులు కార్లు ఆటోలు ప్రైవేట్ బస్సులు తదితర వాహనాలు ఉదయాన్నే గుట్టపైకి చేరుకున్నారు. ఆలయ సమీపంలోని పవిత్ర చింతామణి జలపాతం వద్ద పుణ్య స్నానాలు ఆచరించి హేమాచల కొండపై ఉన్న ఆలయానికి చేరుకున్నారు ఆల అర్చకులు రాజశేఖర్ శర్మ, కారంపొడి పవన్ కుమార్ ఆచార్యులు, ఈశ్వర్ చంద్, స్వామివారికి ఉదయం 10 నుంచి 12గంటల వరకు నువ్వుల నూనెతో తీల తైలాభిషేకం పూజలు నిర్వహించి నూతన పట్టు వస్త్రాలతో అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమంలో పాల్గొని మానవ శరీరంలో పోలి ఉండే స్వామివారి నిజస్వరూపం దర్శనం చేసుకొని పులకరించారు స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ పూజారు గోత్రనామాలతో స్వామివారికి ప్రత్యేక అర్చనాలు జరిపించి స్వామి వారి చరిత్ర ఆలయ పురాణం వివరించి వేద ఆశీర్వదించచన ఇచ్చారు. సంతన కోసం వచ్చే ప్రత్యేక పూజలు జరిపించుకుంటున్న పలుకూరు దంపతులు స్వామివారి నాభిచందనం ప్రసాదాన్ని పూజారులు అందజేశారు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలో దైత అమ్మవారు (వనదేవత) వద్ద కోళ్లు మేకలను భలించి సమీపంలోని చెట్ల కింద పంటవార్పు చేసుకొని కుటుంబ సభ్యులకు కలిసి భోజనాలు చేసి సాయంత్రం వరకు సేద తీరి వారి స్వస్థలాలకు తరలివెల్లారు ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆలయ ప్రాంగణంలో భక్తజన సందడి నెలకొంది కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ సీతారాములు, శేషు, నూతలకంటి అజయ్, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరి ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించండి.



మంగపేట, జూన్ 28 మన సాక్షి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం టీ. కొత్తగూడెం, ములుగు జిల్లా మంగపేట మండలం అకినేపల్లి మల్లారం జంట గ్రామాలను సస్యశ్యామలం చేసిన గోదావరి నది సీతారామ ఎత్తిపోతల పథకం కొంతకాలంగా మరామ్మత్తు లకు గురై రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నందున ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డీ నాగిరెడ్డి కటుకూరి శేషయ్య, పాడి హేమంత్ రెడ్డి, దాట్ల నరేష్, రాజేష్, ముద్దుకృష్ణ, చింటూ, అకినేపల్లి మల్లారం, టి కొత్తగూడెం, జంట గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పీవీ నరసింహా రావు కు ఘన నివాళి



ఆమనగల్లు ప్రతినిధి,జూన్ 28 మనసాక్షి:
దివంగత మాజీ ప్రధాని పివి నరసింహా రావుకు పలువురు ఆమనగల్లు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాదులోని గాంధీ భవన్లో శనివారము కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీవీ నరసింహా రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.నీవల్లల్పించిన వారిలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు,పిసిసి కార్యదర్శి మధుసూదన్ రెడ్డి,లు నివాళులర్పించారు.

# కె ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ



కుల్కచర్ల, జూన్ 28, మన సాక్షి:
వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని కె ఎస్ ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు (చైర్మన్) శరత్ కుమార్ రెడ్డి తండ్రి శివకుమార్ రెడ్డి 39వ వర్ధంతి జ్ఞాపకార్థంగా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మరియు ప్రైవేటు ఆసుపత్రుల దగ్గర పండ్ల పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా హమాలి సంఘం సభ్యులకు కూడా పండ్ల వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే స ర్ ట్రస్ట్ సభ్యుడు గాదె మహిపాల్, చాపల గూడెం మాజీ సర్పంచ్ గండి లక్ష్మణ్, గడుసు మహిపాల్, బోయిని భీమయ్య, బిజ్జారం రామచంద్రయ్య, కొండ అంజి, పోలేమోని అంజిలయ్య, చాకలి అంజిలయ్య మరియు ఆంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇందరమ్మ ఇళ్లు పరిశీలించిన ఎంపిడిఓ



కల్లూరు జూన్ 28(మన సాక్షి)కల్లూరు మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం గ్రామంలో శనివారం కల్లూరు ఎంపిడిఓ చంద్రశేఖర్ పర్యటించారు. ఈ కార్యక్రమంలో పల్లె ప్రకృతి వనం నందుపల్లె పకృతి వనం నందు మొక్కలు పరిశీలించడం జరిగినది.అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను కలిసి నిబంధనల ప్రకారం ఇళ్లను నిర్మించుకోవాలని బిల్లులు కూడా వెంటనే చెల్లించడం జరుగుతుందని వర్ష కాలం ప్రారంభం అయిందని వేగంగా నిర్మాణాలు చేపట్టాలని బిల్లులు సకాలంలో ఇస్తామని లబ్ధిదారులకు అవగాహన కల్పించడం జరిగింది. స్థానిక అంగన్వాడీ కేంద్రం పరిశీలించి మెనూ ప్రకారం ఆహారం అందించాలని సెంటర్లో పరిశుభ్రత లు, సమయపాలన పాటించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో ముగ్గు వెంకటాపురం కార్యదర్శి ఆంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ కె కృష్ణ ,అంగన్వాడీ టీచర్లు, ఇందరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలే నా బలం... నా బలగం...!!

పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి,



కుల్కచర్ల, జూన్ 28,మన సాక్షి: పార్టీ కార్యకర్తలే నా బలం...నా బలగం... అని పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా పిసిసి ఉపాధ్యక్షులు ఎంజీఆర్ వినోద్ కుమార్ రెడ్డి, కో అబ్జర్వర్ రామ్ శెట్టి నరేందర్ మరియు పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... రానున్న స్థానిక ఎన్నికలని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలను దిశ నిర్దేశం చూయించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బూత్ లెవెల్ అధ్యక్షులను చేసి చేసే కార్యక్రమాలను వివరించారు. గత రెండు సంవత్సరాల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలుపరచిందని అన్నారు. బూతు లెవెల్ నాయకులు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క ఓటర్లను పోలింగ్ కేంద్రాల దగ్గరికి తీసుకువచ్చి ఓటు వేసే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే వారికి సముచిత స్థానం ఉంటుందని, అన్ని మండలాల గ్రామాలలో పార్టీ అధ్యక్షులుగా పనిచేసేందుకు నాయకుల నుంచి దరఖాస్తులు స్వీకరించామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు బోలుసాని భీమ్ రెడ్డి, బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య, ఎక్స్ ఎంపీపీ పరమటి అంజిలయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ సత్య హరిచంద్ర, శ్రీ రామలింగేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు తిరుమలాపూర్ వెంకటయ్య, కుల్కచర్ల మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎంఏ జలీల్ బొమ్మిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు నల్లమల్ల మొగులయ్య, బొమ్మిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ హెచ్ కృష్ణయ్య, యువ నాయకులు స్వామి మరియు వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నివాళులర్పించిన మాజీ ఎంపీ బడుగుల



కేతేపల్లి, జూన్ 28, మనసాక్షి కేతేపల్లి మండలం భీమారం గ్రామానికి చెందిన, ఇటీవల మరణించిన చిమట వెంకటయ్య దశదినకర్మలో మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలొ మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం , సూర్యాపేట జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్, బండారు రాజా, బడుగుల నాగేశ్వరరావు , శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.


# పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యే గాంధీ,మేయర్,అధికారులు



శేరిలింగంపల్లి ,28జూన్, మన సాక్షిఐటీ కారిడార్‌లోని వాహనదారులకు ఊరట కల్పించేందుకు మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి కొండాపూర్ వరకు 6 వరుసలతో నిర్మించిన పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడంతో గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ చాలావరకు తగ్గనుంది. ఔటర్ రింగు రోడ్డు నుంచి కొండాపూర్ వరకు రూ.182.72 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్లైఓవర్ వాహనదారులకు అందుబాటులోకి వచ్చింది. ప్రభుత్వం ఈ ఫ్లైఓవర్?కు పీజేఆర్ ఫ్లైఓవర్‌గా నామకరణం చేయగా, శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే గాంధీ పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కొత్త ఫ్లైఓవర్ నిర్మాణంతో హైదరాబాద్‌లో అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. మొత్తం 1.2 కిలోమీటర్ల పొడవు, 24 మీటర్ల వెడల్పుతో ఆరు వరుసలుగా ఈ ఫ్లైఓవర్‌ను ఆధునిక ప్రమాణాలతో నిర్మించారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభంతో ఓఆర్‌ఆర్ నుంచి కొండాపూర్, హఫీజ్‌పేట్ మార్గాల్లో ప్రయాణించే వారికి ప్రయాణ సమయం గణనీయంగా ఆదా అవుతుంది.ముఖ్యంగా హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రధాన వాణిజ్య ప్రాంతాలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. కొండాపూర్, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు ఇకపై ఎలాంటి ట్రాఫిక్ అడ్డంకులు లేకుండా నేరుగా ఔటర్ రింగ్ రోడ్డుకు చేరుకోవచ్చు. దీనివల్ల ఐటీ ఉద్యోగులు, స్థానిక నివాసితులు, విమానాశ్రయ ప్రయాణికులకు ఎంతో మేలు జరగనుంది.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వెంకట్ రెడ్డి , తహసీల్దార్ వెంకరెడ్డి ప్రాజెక్ట్ అధికారులు ఎస్ఈ శ్రీ లక్ష్మి ఈఈ నామ్య డీఈ హరీష్ బాబు, ఏఈ శివ కృష్ణ జిహెచ్ఎంసి ఎస్ఈ శంకర్ నాయక్ డీఈ ఆనంద్ మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు ,నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పెద్ద స్సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు లలితకళాసమితి 50 వసంతాల కళా జాతర



జగిత్యాల,జూన్28,(మన సాక్షి) జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని కళానగర్ వినాయక మంటపం వద్ద లలితకళాసమితి 50 వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో ఆదివారం రోజున సాయంత్రం 06:30 గంటలకు లలితకళాసమితి వ్యవస్థాపకులు స్వర్గీయ డీ.వీ. మురళి మోహనాచార్య, నాగుల చిన్నయ్య కళానగర్ కు చెందిన స్వర్గీయ కళాకారుల యాదిలో లలితకళాసమితి ఆధ్వర్యంలో కళానగర్ మిత్రమండలి, కళాభిమానుల సహకారంతో మీనాక్షి నృత్య కళా నిలయం తోట శ్రీవాణి శిష్య బృందం చే శాస్త్రీయ నృత్య ప్రదర్శన, మయూరి డ్యాన్స్ అకాడమీ శేఖర్ మాస్టర్ శిష్య బృందం చే జానపద నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడును . ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లలిత కళా సమితి మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు గోధూర్ మురళి ,కోటగిరి చైతన్య తెలిపారు.

## జన్మతః పౌరసత్వం ఇక అందని ద్రాక్ష

### సుప్రీం తీర్పుతో...నెగ్గనున్న ట్రంప్ పంతం



వాషింగ్టన్,జూన్28 జన్మతః అమెరికా పౌరసత్వ హక్కు వివాదంలో అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ పంతం నెగ్గనుంది. ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడికి ఉండే అధికారాలను దేశ సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ విషయంలో ట్రంప్ అధికారాల నిలిపివేతకు దిగువ న్యాయస్థానాల జడ్జిల తీర్పును సు ప్రీంకోర్టు పరిమితం చేసింది. అమెరికాలో జన్మించే నవజాత శిశువులకు స్వతహాసిద్ధంగా తక్షణం అమెరికా పౌరసత్వం కల్పించే విధానం ఇప్పటివరకూ అమలులో ఉంది. అయితే ఇది కుదరదని ట్రంప్ తమ రెండోసారి అధికార ఆరంభంలోనే ఆంక్షలకుదిగారు. దీనిపై మూడు రాష్ట్రాలు కోర్టుకువెళ్లాయి. అక్కడ ట్రంప్ అధికారాలకు బ్రేక్ పడింది. అయితే ఇప్పుడు సుప్రీంకోర్టు 6:3 తీర్పుతో దిగువ కోర్టుల ఆంక్షలను పరిమితం చేసింది. అధికారిక నిర్ణయాల అమలు విషయాల పరిశీలన తరువాత ఈ జడ్జిల తీర్పును పరిమితం చేశారు ఇంజెక్షన్‌లను నిలిపివేయాలనే ట్రంప్ అధికార యంత్రాంగ అభ్యర్థనను ఆమోదించింది. ఈ పరిణామంతో ఇకపై ఆయా రాష్ట్రాలలో కూడా జన్మతః పౌరసత్వ హక్కు సంపూర్తి అమలు సాధ్యం కాదు. పలు ఇతర అంశాల పరిధిలోనే నదజాత శిశువులకు సిటిజన్‌షిప్ బై బర్త్ స్థాయి కల్పిస్తారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వామి ప్రదీప్తానందపై దుమారం

### తనపై పలుమార్లు అత్యాచారం చేశాడని ఓ మహిళ ఫిర్యాదు



కోల్‌కతా,జూన్28 పద్మ శ్రీ అవార్డు గ్రహీత స్వామి ప్రదీప్తానందపై పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఓ మహిళ సంచలన ఆరోపణలు చేసింది. కార్తీక్ మహారాజ్ గా ప్రసిద్ధి చెందిన స్వామి ప్రదీప్తానంద తనపై పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపించింది. తనకు పాఠశాలలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి 2013 నుంచి పలుమార్లు తనపై కార్తీక్ మహారాజ్ అత్యాచారం చేశాడని వెల్లడించింది. ఈ ఏడాది కేంద్రం బహూకరించిన పద్మశ్రీ అవార్డు గ్రహీతలలో మహారాజ్ ఒకరు. ఆయనపై ఇలాంటి ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. పశ్చిమబెంగాల్ లోని ముర్షిదాబాద్ జిల్లాలోని భారత్ సేవాశ్రమ్ సంఘ బెల్దంగా యూనిట్ బాధ్యతలను కార్తీక్ మహారాజ్ నిర్వర్తిస్తున్నారు. ఆయనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆశ్రమంలోని పాఠశాలల్లో ఒకటైన చాణక్ ఆదివాసీ అబాసిక్ బాలికా విద్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తానని మహారాజ్ హామీ ఇచ్చారని, 2013 జనవరిలో తనకు పాఠశాల హాస్టల్‌లో వసతి కూడా కల్పించారని పేర్కొంది. త్వరలోనే ఉద్యోగం కూడా ఇప్పిస్తానని హామీ ఇచ్చి తనపై లైంగిక దాడులకు పాల్పడ్డారని ఆరోపించింది. ప్రతిరోజు తనను ఆశ్రమం ఆవరణలో ఉన్న బిల్డింగ్ ఐదో అంతస్థులోకి తీసుకెళ్లి అత్యాచారం చేసేవాడని ఫిర్యాదులో పేర్కొంది. లైంగిక దాడి కారణంగా 2013లోనే తాను గర్భవతి నయ్యానని, పాఠశాల సిబ్బందితో కలిసి కార్తీక్ మహారాజ్ తనను ఓ నర్సింగ్ హోమ్‌కు తీసుకెళ్లి బలవంతంగా గర్భస్రావం చేయించాడని బాధితురాలు తెలిపింది. ఆ తర్వాత తనను ఉద్యోగంలోకి తీసుకోకుండా బయటకు పంపేశారని తెలిపింది. ఆ తర్వాత ఆశ్రమం నుంచి ఇద్దరు వ్యక్తులు వచ్చి తనను ఓ వాహనంలో ఎక్కించుకుని బెదిరించారని, మళ్లీ కార్తీక్ మహారాజ్‌తో మాట్లాడే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారని బాధితురాలు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసింది. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. కాగా, బాధితురాలు చేసిన ఆరోపణలను కార్తీక్ మహారాజ్ ఖండించారు. ఇది తన పేరును, కీర్తిని కించపరచడానికి జరిగిన కుట్ర అని, కాలం అన్నింటికీ సమాధానం చెబుతుందని అన్నారు. తమ ఆశ్రమంలో ఎంతో మంది మహిళలు ఉన్నారని, వారందరినీ తాము తల్లులుగానే భావించి గౌరవిస్తామని పేర్కొన్నారు.

## కోల్‌కతా ఘటనలో సెక్యూరిటీ గార్డు అరెస్ట్

కోల్‌కతా,జూన్28 దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న దక్షిణ కోల్‌కతా లా కాలేజీ సామూహిక అత్యాచార ఘటనలో పోలీసులు తాజాగా సెక్యూరిటీ గార్డును అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ముగ్గురని అరెస్ట్ చేశారు. అంతకుమునుపు, ప్రధాన నిందితుడితో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసు వర్గాల కథనం ప్రకారం, విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన సమయంలో సెక్యూరిటీ గార్డు ఆ పరిసరాల్లోనే ఉన్నాడు. నిందితుడి సూచనల మేరకు అతడు గార్డు రూమ్‌లో బాధితురాలిని ఒంటరిగా వదిలి వెళ్లిపోయాడు. సహాయం కోసం ఆమె పలుమార్లు వేడుకున్నా అతడు జోక్యం చేసుకోలేదు. ఈ ఘటన గురించి కాలేజీ అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయడం సెక్యూరిటీ గార్డు బాధ్యత. కానీ అతడు ఇవేవీ చేయలేదని పోలీసులు చెబుతున్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన విషయం సెక్యూరిటీ గార్డును ప్రశ్నించినప్పుడు స్పష్టమైందని అన్నారు. ఈ నేపథ్యంలో అతడిని అరెస్టు చేసినట్టు తెలుస్తోంది.

# పివికి కెసిఆర్ ఘన నివాళి

### ఘనంగా నివాళి అర్పించిన పార్టీ నేతలు



హైదరాబాద్,జూన్28పీవీ మన తెలంగాణ ఠీవి.. భారతదేశ ఆణిముత్యం..' అని బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు అభివర్ణించారు. పీవీ స్ఫూర్తితో ప్రజా సంక్షేమ పాలన కొనసాగించడమే వారికి మనం అర్పించే నివాళి అని పేర్కొన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన దేశాభ్యున్నతికి చేసిన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ బిడ్డగా, పాలనాదక్షుడిగా, భారత ప్రధానిగా.. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టి, జాతి ఔన్నత్యాన్ని నిలబెట్టిన గొప్ప వ్యక్తి పీవీ అని ప్రశంసించారు. బహు భాషా కోవిదుడుగా, సాహితీవేత్తగా, రాజకీయ దురంధరుడుగా, దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన తీరు అజరామరమని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొద్దికాలమే పనిచేసినా ఆయన తెచ్చిన పాలనా సంస్కరణలు ఆదర్శమని కొనియాడారు. వారి కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొని 'పీవీని తెలంగాణ ఠీవిగా' ప్రపంచానికి చాటిన ఘనత బీఆర్ఎస్ సర్కారుకే దక్కిందని తెలిపారు. పీవీ శతజయంత్యుత్సవాలను ఘనంగా జరుపుకోవడమే కా కుండా, భవిష్యత్తు తరాలు ఆయన కృషిని గుర్తుంచుకొని స్ఫూర్తి పొందేవిధంగా నెక్లెస్ రోడ్డుకు పీవీ మార్గ్‌గా నామకరణం చేశామని గుర్తుచేశారు. పీవీ 16 అడుగుల కాంస్య విగ్రహాన్ని నెలకొల్పామని, పీవీ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఆయన వారసత్వం కొనసాగింపుగా కూతురు సురభి వాణీదేవికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని గుర్తుచేశారు. పీవీకి భారతరత్న పురస్కారం ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని తెలిపారు. పీవీ కృషికి గుర్తింపుగా వంగర, లక్నెపల్లిని పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడంతోపాటు వరంగల్, కరీంనగర్, వంగర, ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో పీవీ కాంస్య విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. పీవీ గొప్పదనాన్ని స్మరించుకోవడం అంటే తెలంగాణ బిడ్డలు తమ గొప్పదనాన్ని గుర్తుచేసుకోవడమేనని కేసీఆర్ పేర్కొన్నారు.

## గిగ్ వర్కర్ల కోసం బోర్డు ఏర్పాటు యోచన

### ఉత్తమ పాలసీ ద్వారా వారికి రక్షణ

### కార్మికశాఖ మంత్రి వివేక్ వెల్లడి



హైదరాబాద్,జూన్28: రాష్ట్రంలో గిగ్ వర్కర్లకు ఉత్తమ పాలసీని తీసుకొస్తామని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. తెలంగాణ గిగ్ వర్కర్ పాలసీ దేశానికే రోల్ మోడల్ అయ్యేలా చూస్తామని ఆయన తెలిపారు. త్వరలోనే గిగ్ వర్కర్లకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ బోర్డును ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తోందని ఆయన అన్నారు. రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో ఇప్పటికే గిగ్ వర్కర్లకు ప్రత్యేకంగా ఓ చట్టాన్ని రూపొందించారని ఆయన గుర్తు చేశారు. త్వరలో తెలంగాణలో కూడా అదే చేయబోతున్నాయని మంత్రి వివేక్ స్పష్టం చేశారు. శుక్రవా రం గి గ్ వర్కర్ల సమస్యలపై సంబంధిత అధికారులతో సచివాలయంలో మంత్రి వివేక్ సమీక్ష స మావేశం నిర్వహించారు. గిగ్ వర్కర్ల సమస్యలు, వారి నుంచి వచ్చిన సూచనల గురించి అధికారులతో మంత్రి చర్చించారు. అనంతరం ఆయన మీ డియాతో మాట్లాడుతూ గిగ్ కార్మికులు చాలా స మస్యలు ఎదుర్కొంటున్నారని వాళ్లకు హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గిగ్ వర్కర్లకు రిజిస్ట్రేషన్ సిస్టమ్‌ను తీసుకొస్తామని ఆయన చెప్పారు. యాజమాన్యాలు, గిగ్ వర్కర్ల నుంచి 66 సూచనలు, సలహాలు వచ్చాయని వాటిపై చర్చించి ఎలాంటి సాయం చేయాలన్న దానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి వివేక్ పేర్కొన్నారు. గిగ్ వర్కర్ల సమస్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ భారత్ సమ్మిట్‌లో మాట్లాడారని అలాగే గిగ్ వర్కర్లకు న్యాయం చేయాలని సూచించారని ఆయన తెలిపారు. గిగ్ వర్కర్ల సమస్యలపై కేబినెట్‌లో చర్చిస్తామని ఆయన పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే గిగ్ వర్కర్లతో మాట్లాడారని మంత్రి వివేక్ గుర్తు చేశారు. గిగ్ వర్కర్ల పాలసీపై కేబినెట్‌లో చర్చించి అసెంబ్లీలో చట్టం తీసుకొస్తామని ఆయన తెలిపారు. గిగ్ వర్కర్లకు కనీస వేతనం వచ్చేలా కృషి చేస్తామని మంత్రి వివేక్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నాలుగున్నర లక్షల గిగ్ వర్కర్లు ఉన్నారని, కొత్త యాక్ట్ వాళ్లకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త యాక్ట్‌లో భాగంగా 2 శాతం సెస్ వినియోగదారులు లేదా కంపెనీ యాజమాన్యం భరించాలన్న ప్రతిపాదనను బిల్లులో పొందుపరుస్తామని మంత్రి వివేక్ పేర్కొన్నారు.

## పూరి రథయాత్రలో తొక్కిసలాట

భువనేశ్వర్,జూన్28 ఒడిశాలోని పూరి జగన్నాథ ఆలయంలో రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 625 మంది గాయపడ్డారు. స్థానిక మీడియా కథనం ప్రకారం చాలా మంది పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో మహిళలు, పిల్లలుఎక్కువ మంది ఉన్నారు. వీరంతా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో జర్నలిస్టులు కూడా ఉన్నారని వార్తలొస్తున్నాయి. రథయాత్రను లాగుతున్న తాళ్లను పట్టుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం వల్ల తొక్కిసలాట జరిగి ఒకరిపై ఒకరు పడిపోయారని మీడియా పేర్కొందిషతగాత్రులలో దాదాపు 70 మంది పూరి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన వారు స్థానిక ఆసుప్రతుల్లో చికిత్స తీసుకుంటున్నారు.

## పివి గురించి ఎంత చెప్పకున్నా తక్కువే

### సముచిత గౌరవం ఇచ్చిన ఘనత బిఆర్ఎస్‌దే: కేటీఆర్



హైదరాబాద్,జూన్28(ఆర్ఎన్ఎ): మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ నివాళులు అర్పించారు. సంస్కరణశీలి, బహుభాషా కోవిదుడు, కవి, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, నిత్య విద్యార్థి... ఇలా భారతరత్న పీవీ నరసింహారావు గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని అన్నారు. భారత ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను తెచ్చి దేశాన్ని భారీ సంక్షోభం నుంచి గట్టెక్కించిన మహా మేధావి పీవీ అని కొనియాడారు. తన సొంత భూమిని ప్రభుత్వానికి అప్పగించి దేశంలో కీలకమైన భూసంస్కరణలను ప్రారంభించిన మహనీయుడు పీవీ అని అన్నారు. గురుకుల విద్యాలయాలకు అంకురార్పణ చేసి విద్యారంగానికి ఎనలేని సేవలు చేసిన పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహించిందని గుర్తు చేసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని.. నెక్లెస్ రోడ్‌కు పీవీ మార్గ్ అని పేరు పెట్టడమే కాకుండా.. పీవీ ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వాలని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తీర్మానం పంపిందన్నారు. పీవీ తనయ సురభి వాణీదేవికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిందని చెప్పుకొచ్చారు. నవ భారత నిర్మాత పీవీ మన తెలంగాణ గడ్డపై పుట్టడం మనందరికీ గర్వకారణమన్నారు. పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## కొందరు నా వ్యాఖ్యలతో నొచ్చుకున్నారు

హైదరాబాద్,జూన్28 సీరియస్‌గా తీసుకున్నారు. వాటిని పట్టించుకోవద్దని కాంగ్రెస్ నేత కొండా మురళి ప్రకటించారు. ఈ మేరకు కాంగ్రెస్ క్రమశిక్షణ కమటీ ముందు హాజరయ్యారు. కాంగ్రెస్ నేత కొండా మురళి వ్యాఖ్యలపై ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఇటీవల పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన శనివారం గాంధీభవన్‌లో పీసీసీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరయ్యారు. గాంధీభవన్‌కు పెద్దసంఖ్యలో కార్యకర్తలతో తరలివచ్చిన ఆయన.. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి ముందు వివరణ ఇచ్చారు. ఆరు పేజీల లేఖను క్రమశిక్షణ కమిటీకి అందించారు. అనంతరం కొండా మురళి మాట్లాడుతూ.. 'నా వ్యాఖ్యలపై మల్లు రవికి వివరణ ఇచ్చాను. కాంగ్రెస్ నేతలంటే నాకు గౌరవం ఉంది. కొందరు నేతలపై వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవద్దు. నేను బలవంతుడినో, బలహీనుడినో అందరికీ తెలుసు. కార్యకర్తలను పట్టించుకోవాలని మాత్రమే కోరాను. రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం కావాలి.

## ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవిన్యూ అధికారులకు లేదా?

### సిపిఐ రాష్ట్ర నాయకులు కల్లూరు వెంకటేశ్వర్లు.



చర్ల, జూన్,28,.మనసాక్షి:చర్ల మండలం కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చర్ల చెక్కులోని 117 సర్వే నెంబర్ లో ఆక్రమణకు గురైన మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని రెవిన్యూ వారు స్వాధీన పరుచుకోవాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చర్ల మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాల అవసరాలకు సెంటు భూమి కూడా దొరికే అవకాశం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చర్ల చెక్కులో సర్వేనెంబర్ 117 లో ఉన్న మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది కొన్ని పార్టీల అండదండలతో ఆక్రమించారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు అడ్డగర్ల తాతాజీ కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణ కల్లూరి సీతారాములు ఉప్పులూరు వెంకట నరసమ్మ బిఎస్పి సీనియర్ నాయకులు కొండా చరణ్, గోగీకార్ రాం లక్ష్మణ్, సామల ప్రవీణ్,చేన్న౦ మోహన్, కొండా కౌశిక్, గుర్రాల విజయ్ కుమార్, పాల్గొన్నారు.

## పీవీ నరసింహారావు జయంతి



మిర్యాలగూడ, జూన్,28,.మనసాక్షి: భారతదేశం ఈరోజు వెలిగిపోతుంది అంటే అందుకు కారణం పీవీ నరసింహారావు అని పలువురు వక్తలు కొనియాడారు. శనివారం స్థానిక సబ్ జైలు రోడ్డు లోని శ్రీ వినాయక స్వామి దేవాలయంలో జరిగిన పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. సభాధ్యక్షులు పులి కృష్ణమూర్తి మాట్లాడుతూ దేశం అభివృద్ధికి పీవీ నరసింహారావు తెచ్చిన సంస్కరణలు మూలమని అన్నారు. తడకమళ్ళ రామచంద్రరావు మాట్లాడుతూ బహు భాషా కోవిదుడు మైనార్టీ ప్రభుత్వము పూర్తిగా నడిపిన పివి అని తెలిపారు. కొప్పోలు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు టీవీలు, రేడియోలు సెల్ ఫోన్లు ఆధునిక యుగం వచ్చిందంటే అందుకు కారణం పీవీ నరసింహారావు అని కొనియాడారు .అడ్వకేట్ గూడూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ నలుమూలల తెలియజేసిన వ్యక్తి పి వి అని అన్నారు. బోయినపల్లి వెంకటరమణారావు మాట్లాడుతూ పలు సంస్కరణలకు మూలపురుషుడు పీవీ నరసింహారావు అని పేర్కొన్నారు. చెన్నూరు రంగారావు మాట్లాడుతూ టీవీతో తనకు కుటుంబ అనుబంధం ఉన్నదని పేర్కొన్నారు. బ్రాహ్మణ సంఘం మహిళా నాయకురాలు సుజిత మాట్లాడుతూ దేశానికి పలు సంస్కరణలు ప్రవేశపెట్టిన మహా వ్యక్తిని చెప్పారు. ప్రజాలహరి అసోసియేట్ ఎడిటర్ చిట్యాల వెంకటరమణ మాట్లాడుతూ ఒక గొప్ప దార్శనికుడు మహానేత పివి అని తెలిపారు. మామిడాల రామ్మోహన్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు పివి భూభాషా ప్రజ్ఞను గుర్తించి కీర్తిస్తున్నాయని చెప్పారు. ప్రజాలహరి ఎడిటర్ చిట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో సూపర్ పవర్ దేశంగా ఉన్నదంటే అందుకు పివి నరసింహారవే కారణమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మధురాంతకం సుధాకర్ శర్మ, తంగిరాల నాగేంద్ర శర్మ, చెన్నూరు రవికుమార్, పులిజాల వాసుదేవరావు, నాగులపాటి ప్రభాకర్, నాగులపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో ఎసిబికి చిక్కిన ఇద్దరు ఉద్యోగులు

పెద్దపల్లి,జూన్28 సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ) ఏ .వినోద్, బిల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఎన్ విజయ్ కుమార్ ఎసిబి వలలో చిక్కుకున్నారు. ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్నకొండ ప్రసాద్ అనే వ్యక్తి రెండేళ్ల క్రితం ఇంటి నిర్మాణం కోసం మున్సిపల్ కార్యాలయంలో అనుమతులు పొందాడు. అయితే, ఇంటినెంబర్ కోసం మే 23వ తేదీ నుండి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. ఇంటి నెంబర్ కోసం రూ.5 వేలు ఇస్తే ఇంటి నెంబర్ ఇస్తామని ఆర్ఐ, బిల్ కలెక్టర్ స్పష్టం చేశారు. దీంతో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. శనివారం ఐదు వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఆర్ఐ, బిల్ కలెక్టర్‌ను రెడ్‌హ్యాండ్‌గా పట్టుకున్నారు. నిందితులను అరెస్టు చేశామని, కోర్టుకు హాజరుపరుస్తామని ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ తెలిపారు. ఈ సోదాలో ఎసిబి సిఐలు
కృష్ణ కుమార్, పున్నం చందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.ఐ

## 42 శాతం రిజర్వేషన్లు అమలులల తరువాతే ఎన్నికలు నిర్వహించాలి

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్



జగిత్యాల,జూన్28,(మన సాక్షి) 42 శాతం రిజర్వేషన్లు అమలు తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం కరీంనగర్ లోని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వకుండానే స్థానిక సంస్థల ఎన్నికల పై తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం తగదని అన్నారు.బీసీ లకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు వెళితే చేతులు కాల్చుకోవడం తప్పదని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ తెలంగాణ అసెంబ్లీ లో తీర్మానించి బిల్లు రాష్ట్రపతి దగ్గరకు రెండు నెలలు గడిచిన స్పష్టత రాలేదని దీని కోసం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాని కోరారు. అఖిల పక్షంతో ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలవాలని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చాయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బీసీల నుండి ప్రతిఘటన ఏదుకోవలసి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి, బోని ప్రశాంత్, నాగుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన బస్ చార్జీలు తగ్గించాలి



జగిత్యాల, జూన్ 28,(మన సాక్షి) టోల్ ఛార్జిల పేరుతో కేంద్రం, బస్ పాస్, బస్ ఛార్జిలతో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుందని జగిత్యాల జిల్లా జెడ్పి తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ విమర్శించారు. పెంచిన బస్ పాస్, బస్ చార్జీలు తగ్గించాలనే డిమాండ్ తో జగిత్యాల ఆర్టీసీ డిపో ఎదుట బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి దావ వసంత ధర్నా నిర్వహించారు. పెంచిన చార్జీలు తగ్గించాలని కోరుతూ డిపో మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలన తీరుకు భిన్నంగా ప్రజా పాలనే ధ్యేయంగా ముందుకు వెళ్తామని, మార్పు దిశగా అడుగులు వేస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బస్ పాస్, బస్ ఛార్జిల ధరలు పెంచి నిరుపేద విద్యార్థుల తల్లితండ్రులపై ఆర్థిక భారం మోపిందని విమర్శించారు. రాయికల్ పట్టణ శివారులోని ఇటిక్యాల సమీపంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల కు వెళ్లే విద్యార్థులు కళాశాల వరకు ప్రయాణ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారన్నారు. రింగ్ బస్ అనగా రాయికల్ మండలం లోని ఆలూరు, వీరాపూర్, ధర్మాజిపేట్, తాట్లావాయి, కట్కాపూర్, దావన్ పెల్లి, వస్తాపూర్, ఒడ్డె లింగాపూర్, కొత్త పేట్, మూట పెల్లి, భూపతిపూర్, రామోజీ పేట్, ఇటిక్యాల గ్రామాల మీదుగా బస్ సౌకర్యం కల్పిస్తూ, ప్రభుత్వ కళాశాల వరకు బస్ నడపాలని సైతం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్లు మహిపాల్ రెడ్డి సందీప్ రావు బి ఆర్ ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు తుమ్మ గంగాధర్ బర్కం మల్లేష్ అనిల్ తెలు రాజు మాజీ జడ్పీటీసీ మహేష్ మాజీ ప్రజా ప్రతినిధులు దేవేందర్ నాయక్ తురగ శ్రీధర్ రెడ్డి బుర్ర ప్రవీణ్ గౌడ్ జక్కుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల,జూన్28,(మన సాక్షి)జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలను, కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులు అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కలిసి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని అత్యంత పేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లు మంజూరు చేశామని,విడతల వారీగా ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించేలా ప్రయత్నాలు చేస్తున్నదని వివరించారు. జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టాలని సూచించారు. బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డ్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాలని, వారు ఆన్లైన్లో నిర్మాణ దశను తెలియజేసి ప్రభుత్వం నుండి బిల్లులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు 191 అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. కల్యాణ లక్ష్మి 17 చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి, హౌసింగ్ పీడీ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం..

### మెట్ పల్లిలో తెలంగాణ జన సమితి ఉమ్మడి జిల్లాల సమావేశం




జగిత్యాల ,జూన్28,(మన సాక్షి)
స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ జన సమితి పార్టీ పక్షాన పోటీ చేస్తామని ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ముఖ్య నాయకులు తేల్చి చెప్పారు. రాష్ట్ర పరిశీలకుల పర్యవేక్షణలో శనివారం మెట్ పల్లి లోని కంతి మోహన్ రెడ్డి స్వగృహంలో గల పార్టీ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల ముఖ్య నాయకులతో ఎన్నికల సన్నాహాక సమావేశం నిర్వహించారు. పార్టీ పక్షాన ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తో అలయన్స్ లో గానీ, ఒంటరిగా గానీ పోటీ చేయడానికి సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన తో పాటు గత పదేండ్ల నిరంకుశ పాలనలో కూడా ఉద్యమ కారులుగా తెలంగాణ జన సమితి పార్టీ నేతలు, కార్యకర్తలు చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా కృషి చేసిన తీరును వివరించారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో పోటీ చేసి తప్పకుండా గెలవబోయే స్థానాల వివరాలను రాష్ట్ర ఎన్నికల పరిశీలకులకు ఆయా జిల్లాల అధ్యక్షులు వివరించారు. ఎంపిటిసి, జడ్పీటిసి, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేయడమేనని నిర్ణయించారు. స్థానికంగా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమయస్ఫూర్తితో పోరాటం చేస్తున్న పార్టీ నేతలను, కార్యకర్తలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి పార్టీ ఎన్నికల సన్నాహక సబ్ కమిటీ నాయకులు కుంట్ల ధర్మార్జున్, గోపగాని శంకర్ రావు, కంతి మోహన్ రెడ్డి, నిజ్జన రమేష్, రాష్ట్ర నాయకులు ముక్కెర రాజు, సర్దార్ వినోద్ కుమార్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, బొజ్జ కనకయ్య, ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ ఆరేపల్లి విజయ్ కుమార్, మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు అరికెళ్ల స్రవంతి, కరీంనగర్ జిల్లా కన్వీనర్ మోర గణేష్, కరీంనగర్ జిల్లా యువజన సమితి అధ్యక్షులు కర్రే సతీష్ యాదవ్, జగిత్యాల జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్, నాయకులు కాట దశరథ రెడ్డి, ఏశాల గంగారెడ్డి, కంతి రమేష్, శనిగరపు అశోక్, వన్నెల శశి కుమార్, మ్యాన సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది.

### నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి.



శివంపేట, జూన్ 28, మన సాక్షి. బడుగు బలహీ న వర్గాల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది అని నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమా మిడి నవీన్ కుమార్ గుప్త ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇండ్ల కు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని ఆయన విమర్శించారు. తెలంగాణలో లాభ పడ్డది కేసీఆర్ కుటుంబం అని తీవ్రంగా ఆరోపించారు. సామాజిక తెలంగాణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని. గత ప్రభుత్వం చేయని పనులన్నీ అభివృద్ధి అనేక సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని ఆయన చెప్పారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను. ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను కూడా అమలు చేసి చూపిస్తుందని సమావేశంలో మండల సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి. మాజీ జెడ్పిటిసిలు కమలా పుల్ సింగ్. ఆ లక్ష్మీ కాంతారావు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పి నవీన్ కుమార్ గుప్తా పి మాధవరెడ్డి. కాముని శ్రీనివాస్. వారాల గణేష్. బి అంజయ్య. ఎండి దావూద్. భావన గారి శ్రీనివాస్.. తిరుపతి రాథోడ్.. ప్రభు గౌడ్. ఈ రాజు గౌడ్. ఈ శ్రీనివాస్ గౌడ్. వర్రీ మల్లేష్ యాదవ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఏసీబీ కి చిక్కిన డేటా ఎంట్రీ ఆపరేటర్



హుజూర్ నగర్,జులై–28(మనసాక్షి): సూర్యాపే ట జిల్లా హుజూర్‌నగర్ మండల తహశీల్దార్ కార్యాలయ ంలో అవినీతి బట్టబ యలైంది. మ్యుటేషన్ పత్రాల జారీ కోసం రూ.12,000 లంచం డిమాండ్ చేస్తూ డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న కర్నాటి విజేత రెడ్డి ఏసీబీ అధికారులకు అడ్డంగా చిక్కారు.ఫిర్యాదుదారు తండ్రి నుండి వారసత్వంగా పొందిన వ్యవసాయ భూమిని తన పేరిట మార్చి మ్యుటేషన్ పత్రాలను ఇవ్వడంలో సహాయపడ తానని చెప్పి లంచాన్ని డిమాండ్ చేసినట్లు సమాచారం. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అధికారులు పకడ్బందీగా వ్యూహరచించి, లంచం తీసుకుంటున్న సమయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.విజేత రెడ్డిని అరెస్ట్ చేసి విచారణ కొనసాగుతున్నట్టు అవినీతి నిరోధక శాఖ అధికారులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## సంపాదకీయం

# బనకచర్ల...మరో కాళేశ్వరం..!

బనకచర్లపై ఇరు రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు చేస్తానని కేంద్రమంత్రి పాటిల్ ప్రకటించిన నేపథ్యంలో ముందుగా ఇరు రాష్ట్రాలు కూర్చుని ఈ సమస్యపై చర్చించాలి. అలాగే కేంద్రం కూడా వివరాలు తెప్పించుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. కెసిఆర్ కాళేశ్వరం చేపడతామని అన్నప్పుడు కేంద్రం ప్రేక్షక పాత్ర వహించింది. ఇవాళ లక్షకోట్లకు పైగా దుబారా అయ్యాయి. కాళేశ్వరం ఎటిఎంగా మారిందన్న మోడీ, అమిత్ షాలు ఏనాడూ నిలదీసి అడగలేదు. నిజాయితీగా ప్రశ్నించలేదు. విచారణకు ఆదేశించలేదు. ఇప్పుడు బనకచర్ల విషయంలో అలాంటి పొరపాట్లుజరక్కూడదు. ఎందుకంటే సాధ్యాసాధ్యాలపై కేంద్రం అధ్యయనం చేయించాలి. ఆర్థిక వనరులపై చర్చించాలి. బనకచర్ల ప్రాజెక్టు ఎత్తిపోతల ప్రాజెక్టు. కింది నుండి పైకి నీటిని ఎత్తిపోయడానికి 4,125 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఇందుకు ప్రతి సంవత్సరం భారీగా ఖర్చు చేయాలి. నిపుణుల అంచనా ప్రకారం కొత్తగా సాగులోకి వచ్చే మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి రూ.50 వేలు ఖర్చు అవుతుంది. ఇంత ఖర్చును ఎవరు భరించాలన్నది చెప్పాలి. ఎందుకంటే కాళేశ్వరంలో ఇదే జరిగింది. కాళేశ్వరం కొనసాగించాలంటే విద్యుత్ వినియోగం తడిసి మోపెడు అవుతుంది. ఇది కళ్లముందు కనిపిస్తున్న సత్యం. దీనిని కాదని బనకచర్ల అంటూ చంద్రబాబు పలవరించడం, కేంద్రం తలూపడం సరికాదు. ఇకపోతే బిఆర్ఎస్ గత తప్పిదాలను పక్కన పెట్టి బనకచర్లపై ఏదో కొంపలు అంటుకున్నట్లుగా గగ్గోలు పెడుతోంది. ప్రాజెక్టులన్నీ దెబ్బతిన్నా యని, వాటికి ప్రమాదం పొంచివుందని అంటోంది. పదేళ్లపాటు లేని ప్రమాదం ఏడాదిన్నరలో ఎలా వచ్చిందో హరీష్ రావు, కెటిఆర్‌లు చెప్పాలి. గగ్గోలు పెడితే అబద్దాలు నిజాలై పోవు. కాళేశ్వంరపై ప్రజల దృష్టిని మళ్లించే ఎత్తుగడలో భాగంగా బిఆర్ఎస్ హంగామా చేస్తోంది. ఎందుకంటే ఓ పద్దతి ప్రకారం ప్రాజెక్టులు, బనకచర్ల, స్కూళ్లు, హాస్టళ్లు తదితర సమస్యలపై ప్రస్తావిస్తూ తెలంగాణ ఆగమై పోయిందన్న రీతిలో మాట్లాడుతు న్నారు. బిఆర్ఎస్ నేతలు చేసే ఆరోపణలు నిజమైతే అందుకు వారే బాధ్యత వహించాలి.ఎందుకంటే పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది వారే కనుక వారే సమాధానం చెప్పాలి.ఇకపోతే బనకచర్లపై ఎపిలో మాట్లాడి సాధ్యాసాధ్యాలు చర్చించాలి. ఎపి సిఎం చంద్రబాబు కూడా పోలవరం పూర్తి కాకుండానే ఇప్పుడు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారు. అసలు లోటు బడ్జెట్‌లో ఉన్న సమయంలో దీనికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పడం లేదు. ఇది సాధ్యమా అన్నది చర్చించడం లేదు. విభజిత ఆంధ్రప్రదేశ్ తర్వాత పోలవరం ఆంధ్రకు వరం అంటూ హంగామా చేసిన నేతలే నేడు బనకచర్ల గురించి హడావుడి చేయడం వెనుక అనుమానాలు ఉన్నాయి.ఈ ప్రాజెక్టు కూడా కారట్రాక్టర్ల, రాజకీయ నాయకుల ఆదాయం సమకూర్చేదిగా మారకూడదన్నదే సకలజనుల అభిప్రాయం. గోదావరి వరద నీటిని రాయలసీమలోని పెన్నా బేసిన్‌కు మళ్లించి తద్వారా రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు ఇవ్వడం లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం చెబుతుంది. గోదావరి నుండి ప్రతి సంవత్సరం సుమారుగా రెండువేల టిఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుంది. ఈ నీటిలో పదో వంతు కనీసం 200 టిఎంసిల నీటిని వెనుకబడిన జిల్లాలకు మళ్లిస్తే రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెరుగుతుందంటూ నేతలు చెబుతున్నారు. ఇందుకోసం రూ.80,112 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసి, జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ అంగీకరించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహాయం చేయాలని ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థికమంత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఆర్థిక శాఖ, జలశక్తి శాఖ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి 48 వేల ఎకరాల భూమిని సేకరించడం, సుమారు 27 కిలో మీటర్ల సొరంగం తవ్వడం, రూ.80 వేల కోట్లు పైగా ఖర్చు పెట్టడం సాధ్యమయ్యే పనేనా అన్న అనుమానాలు వస్తున్నాయి. కాళేశ్వరం తరహాలో కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకే అన్న అనుమానాలు వస్తున్నాయి. అందుకే కేంద్ర అధికారులు ఆదిలోనే అడ్డువేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ తోపాటు ఇతర హామీలు అమలు చేయడానికి ఖజానా ఖాళీ అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం రూ.80 వేల కోట్ల భారీ ఖర్చుతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాననడం అనుమానాలకు తావిస్తోంది. ఇది సాధ్యమేనా అని అనేకమంది ఇప్పటికే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అఖిలపక్ష సమావేశం వేసి, నీటిపారుదలరంగ నిపుణుల అభిప్రాయాలను, సూచనలను తీసుకోవడం ప్రభుత్వ కనీస బాధ్యత. ఆ తరవాతే దీనిపై ముందుకు సాగాలి. దీనికన్నా ముందు పోలవరం సజావుగా పూర్తి కావాలి. పోలవరం బాధితులు ఇప్పటికే రోడ్డున పడ్డారు. వారిని ఆదుకునే ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. భూములు, ఇళ్లు కోల్పోయిన గిగిరిజనులు గౌరవంగా బతికేలా చేయాలి. అమరావతికి భూమలు ఇచ్చిన రైతులు కూడా దర్జాగా బతకగలగాలి. ఇవన్నీ చేయకుండా, నిపుణలుతో చర్చించకుండా ముందుకు సాగాలనుకోవడం చంద్రబాబుకు తగనిపని. ఈ ప్రాజెక్టు గేమ్ చేంజర్, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు, హైబ్రిడ్ యాన్యూటీ (హమ్) స్కీమ్ అని చెబుతున్నారు. ప్రాజెక్టులు కట్టి, నీటిపారుదల అభివృద్ధి చేస్తే ఎవరికి అభ్యంతరం వుండదు. కానీ గత ఐదేళ్ల చంద్రబాబు ప్రభుత్వ హయాంలో అలా జరగలేదు. ఉమ్మడి ఎపిలో కూడా చంద్రబాబు అనేక ప్రాజెక్టులు చేపట్టినా పూర్తిచేయలేక పోయారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన అనేక సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదు. అవేవీ వ్యవసాయాభివృద్ధికి తోడ్పడలేదు. కానీ కాంట్రాక్టర్లకు, అధికార పార్టీల నాయకులకు ప్రధాన ఆదాయ వనరులుగా మారాయి. అందుకు పోలవరమే సాక్ష్యం. విభజన తరవాత ఐదేళ్లు పాలించిన చంద్రబాబు అమరావతిని, పోలవరాన్ని పూర్తి చేయలేక పోయారు. తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ కూడా ఈ రెంటినీ పక్కన పెట్టి ఎపిని అప్పులకుప్పగా తయారు చేశారు. ఈ

# జలయజ్ఞంతో మొదలైన ధనయజ్ఞం

## ప్రాజెక్టులు చేపట్టి.. దోచకునే యత్నం- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం



అమరావతి,జూన్28 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్.రాజశేఖరరెడ్డి జలయజ్ఞం పేరుతో అనేక ప్రాజెక్టులను ఏకకాలంలో చేపట్టి అవి కాంట్రాక్టర్లకు, రాజకీయ నాయకులకు ధనయజ్ఞం లాగా మారిన వైనం చూసాం. అలాగే 2014-15 నుండి 2018-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం పోలవరంతో కలిపి 56 సాగునీటి ప్రాజెక్టులను రూ.80,792 కోట్లతో పూర్తి చేస్తామని చెప్పి వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తిచేయలేదు. గత వైసిపి ప్రభుత్వం కొత్తగా మరో 37 ప్రాజెక్టులను ఒకేసారి ప్రారంభించి 4 సంవత్సరాల్లో పూర్తిచేస్తామని ప్రకటించి రూ.61,573.15 కేటాయించి, అందులో రూ.32,059,61 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న లేదా నిర్మాణంలో వున్న ప్రాజెక్టులు పూర్తయితే భారీ ప్రాజెక్టుల ద్వారా 580.692 టిఎంసీల నీటితో 50,95,394 ఎకరాలు, మధ్యతరహా ప్రాజెక్టుల ద్వారా 25.111 టిఎంసీల నీటితో 2,82,238 ఎకరాలు, చిన్నతరహా ప్రాజెక్టుల ద్వారా 3.742 టిఎంసీల నీటితో 58,052 ఎకరాలు మొత్తం 54,35,684 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల ప్రాజెక్టు గురించి అధికార పార్టీ మాట్లాడినా, ప్రతిపక్షం ప్రశ్నించకపోయినా ప్రజలు ప్రశ్నించాలి. కేంద్రం ఆరా తీయాలి. ఎందుకంటే ఇది సాధ్యమా కాదా అన్నది ముందు తేల్చాలి. కెసిఆర్ లాగా చంద్రబాబు చేస్తానంటూ చూస్తూ ఊరుకోరాదు. బనకచర్ల ప్రాజెక్టును మూడు దశల్లో నిర్మించాలని నిర్ణయించినట్లు సిఎం చంద్రబాబు చెబుతున్నారు. మొదటి దశలో ప్రస్తుతం వున్న పోలవరం కుడి కాలువ సామర్థ్యాన్ని 17,500 నుండి 38,000 క్యూసెక్కులకు పెంచుతారు. పోలవరం ఎత్తును 45.72 మీటర్ల నుండి 41.15 మీటర్ల ఎత్తుకు కుదిస్తూ కేంద్ర కేబినెట్ గత ఆగస్టులో తీర్మానించింది. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించలేదు. 41 మీటర్ల వరకే నీరు వుంటే 42 మీటర్ల నుంచి బనకచర్ల ప్రాజెక్టుకు నీరు తరలిస్తామనడం ఎలా సాధ్యం? అలాగే రెండో దశలో కొత్తగా పల్నాడు జిల్లాలోని బొల్లాపల్లి దగ్గర 150 టిఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్ నిర్మించాలి. దీనివల్ల బొల్లాపల్లి మండలంలో 15 గ్రామాలు నీటి మునుగుతాయి. వీరికి పునరావాసం కల్పించాలి. రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకే ఇప్పటికీ పరిహారం, మౌలిక సౌకర్యాలు కల్పించక పోవడంతో వారు పోరాడుతున్నారు. కొత్తగా ఈ 15 గ్రామాల పునరావాసం ఎప్పటికి తీరుతుందన్నది ప్రశ్నార్థకంగా ఉంది. మూడో దశలో బొల్లాపల్లి రిజర్వాయర్‌లో 172 మీటర్ల నుండి 300 మీటర్లకు ఎత్తిపోసి, నల్లమలలో తవ్వే టన్నెళ్ల ద్వారా బనకచర్ల రెగ్యులేటర్‌కు తరలించాలి. బనకచర్ల మొత్తం ప్రాజెక్టు ఖర్చులో ఈ మూడో దశ పనులకే దాదాపు సగం ఖర్చు అవుతుంది. మొదటి, రెండు దశలతో పోలిస్తే మూడో దశ పని క్లిష్టమైంది. బనకచర్ల ప్రాజెక్టును సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అంటున్నారు. అంటే నీటిపారుదల శాఖ సిబ్బంది వేతనాలు, ప్రాజెక్టు నిర్వహణకు అయ్యే ఖర్చును రైతులే భరించాలేమో! ప్రస్తుత ఖర్చుల ప్రకారం ఎకరాకు యాభై వేల రూపాయలను రైతులు చెల్లించాలి. ఇది ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం పెరగడమే తప్ప తగ్గే సమస్యే లేదు. దాదాపు ఉచితంగా సాగునీరు ఇస్తేనే పండిన పంట గిట్టుబాటు కాక ప్రాజెక్టులో నీరు వున్నప్పటికీ ధాన్యం పడించడానికి రైతులు సిద్ధపడని స్థితిలో ఇంత ఖర్చును భరించడం వ్యవసాయదారులకు సాధ్యమా? ఈ మాత్రం ఆలోచన పాలకులకు తెలియక కాదు. డిజిటల్ అగ్రి మిషన్ పేరుతో కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయాన్ని అప్పగిం చేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికే విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించి వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే విధానాన్ని గతంలో జగన్ మోహన్ రెడ్డి, ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ద్వారా అమలు చేయించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. అటు విద్యుత్ చార్జీలు, ఇటు సాగునీటి ఖర్చులను పేద రైతులే కాదు, మధ్యతరగతి రైతులు కూడా భరించడం సాధ్యం కాదు. ఇప్పటికే రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి పేరుతో 11 లక్షల ఎకరాల భూమి కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి పోతుంది. రానున్న రోజుల్లో బనకచర్ల లాంటి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుల ద్వారా మరికొన్ని లక్షల ఎకరాల భూమి ఈ కంపెనీల చేతుల్లోకి వెళ్తుంది. అందువల్ల ముందుగా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి చిత్తశుద్దిని చాటుకోవాలి. జలయజ్ఞం పేరుతో చేపట్టిన ధనయజ్ఞానికి చెల్లుచీటి పలకాలి.

# సర్వీస్ ట్యాక్స్‌పై వెనక్కి తగ్గని కెనడా

## కెనడాతో వాణిజ్య చర్చలు ముగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటన



వాషింగ్టన్,జూన్28 కెనడా విధిస్తున్న డిజిటల్ సర్వీస్ ట్యాక్స్ పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గుర్రుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా కీలక ప్రకటన చేశారు. ఈ డిజిటల్ సర్వీస్ ట్యాక్స్‌పై కెనడా వెనక్కి తగ్గకపోవడంతో ఆ దేశంతో అన్ని రకాల వాణిజ్య చర్చలు ముగిస్తున్నట్టు తాజాగా ప్రకటించారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో సంచలన ప్రకటన చేశారు. 'కెనడాతో అన్ని రకాల వాణిజ్య చర్చలను తక్షణమే నిలిపివేస్తున్నాం' అని ప్రకటించారు. కెనడలో డిజిటల్ సేవల పన్ను గతేడాది అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే, కంపెనీలు మాత్రం ఈ ఏడాది జూన్ 30 నుంచి పన్ను చెల్లింపులు ప్రారంభించాలని నిర్ణయించుకున్నాయి. ఈ చట్టం ప్రకారం.. కెనడాలో ఆన్‌లైన్ ద్వారా గణనీయమైన ఆదాయం అర్జించే పెద్ద డిజిటల్ కంపెనీలు తమ ఆదాయంపై 3 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్ సేవలు, ఆన్‌లైన్ ప్రకటనలు, సోషల్ మీడియా సేవలు, వినియోగదారుల డేటా అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ఈ పన్ను పరిధిలోకి వస్తుంది. ఈ విధానం యూఎస్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన పెద్ద పెద్ద టెక్ కంపెనీలు, ఇ-కామర్స్ ఎ÷-లాట్‌ఫామ్‌లపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. దీంతో అధ్యక్షుడు దీనిపై ప్రధానంగా దృష్టి సాధించారు. జూన్ 30 నుంచి ఈ కొత్త పన్నుల విధానం అమల్లోకి రానున్న నేపథ్యంలో ట్రంప్ ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఇది ముమ్మాటికీ టిఎంసి ప్రభుత్వ వైఫల్యం

## తన కూతరు ఘటన తరవాత పరిస్థితులు మారలేదు- తాజా ఘటనపై ఆర్జీకర్' మృతురాలి తండ్రి తీవ్ర ఆవేదన

కోల్‌కతా,జూన్28 గతంలో కోలకతాలోని ఆర్జీకర్ వైద్య కళాశాలలో ఓ విద్యార్థినిపై హత్యాచార ఘటన మరవకముందే పశ్చిమబెంగాల్‌లో న్యాయ కళాశాల ప్రాంగణంలోనే ఓ విద్యార్థిని (24)పై సామూహిక అత్యాచార ఘటన నెలకొనడంతో మహిళల భద్రతపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నెలకొంది. ఈ దారుణాన్ని 'ఆర్జీకర్' మృతురాలి తండ్రి తీవ్రంగా ఖండించారు. ఈ కేసులో అరెస్టయిన వారంతా అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారే అని ఆరోపించారు. టీఎంసీ ప్రభుత్వ ఉదాసీనత వల్లే రాష్ట్రంలో అత్యాచారాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో తన కుమార్తె హత్యాచారానికి గురైనప్పుడు వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలియజేసినా.. ఎంత పోరాడినా మహిళలపై జరుగుతున్న దారుణాలలో ఎలాంటి మార్పు రావడంలేదని ఆవేదన వ్యక్తందచేశారు. 'నా కుమార్తె లాంటి అభాగ్యులు ఇంకా ఎంతమంది ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలి కావాలి. రాష్ట్రంలో ఇటువంటి దారుణాలు మళ్లీ మళ్లీ జరుగుతున్నాయి. నా కుమార్తె విషయంలో జరిగిన అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ.. వేల మంది వీధుల్లోకి వచ్చారు. అయినా ఇటువంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. కాలేజీలోని వారే దారుణాలకు పాల్పడుతున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కావద్దంటే న్యాయ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు నిందితులకు కఠిన శిక్ష విధించాలి' అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.న్యాయ విద్యార్థినిపై అత్యాచార ఘటనపై టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విద్యార్థినిపై ఆమె స్నేహితులు అత్యాచారం చేస్తే ఎవరేం చేస్తారని ప్రశ్నించారు. పోలీసులు కళాశాలల్లో ఉంటారా అంటూ మీడియాపై విరుచుకుపడ్డారు. ఇటువంటి ఘటనల్లో మహిళలు ప్రభుత్వాలతో కాకుండా ఈ దారుణాలకు పాల్పడుతున్న మగాళ్లకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఆయన వ్యాఖ్యలను ప్రతిపక్ష భాజపా నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. కోల్‌కతాలోని ఓ న్యాయ కళాశాల విద్యార్థిని(24)పై పూర్వ విద్యార్థి, ఇద్దరు సీనియర్లు విద్యాసంస్థ ప్రాంగణంలోనే అత్యాచారానికి ఒడిగట్టారు. విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగినట్టు వైద్య పరీక్షల్లో రూఢీ అయిందని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. గురువారం ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా.. శుక్రవారం ప్రధాన నిందితుడు మోనోజిత్ మిశ్రా(31)కు అదుపులోకి తీసుకున్నారు. మోనోజిత్ మిశ్రాకు టీఎంసీ నేతలతో సన్నిహిత సంబంధాలున్నట్లు తెలుస్తోంది. తనను వదిలేయాలంటూ ఆమె ఎంతగా ప్రాధేయపడినా నిందితులు కనికరించలేదని.. తనపై చేసిన దారుణాన్ని రికార్డ్ చేసి ఆ వీడియోలను అందరికీ చూపిస్తామని బెదిరించారని బాధితురాలు వాపోయింది. తప్పించుకొనేందుకు ప్రయత్నిస్తే హాకీ స్టిక్‌తో దాడి చేశారని పోలీసులకు వెల్లడించింది.

# డిమాండ్ పెంచేసిన శ్రీలీల



పెళ్లి సందడిసినిమాతో తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమైన శ్రీలీల ఆ తర్వాత మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోవలసిన అవసరం పడలేదు. ఎందుకంటే ఆమెకు వరుస సినీ అవకాశాలు అలా వచ్చి పడ్డాయి. నిజానికి ఆమెకు ఎన్ని హిట్ సినిమాలు ఉన్నాయో అన్ని ఎ÷-లాప్ సినిమాలు కూడా ఉన్నాయి. కానీ ఆమె డిమాండ్ మాత్రం తగ్గడం లేదు, సరికదా ఎప్పటికప్పుడు పెరుగుతోంది. ఇప్పటికే ఆమె రెమ్యూనరేషన్ చాలాసార్లు పెంచింది. తాజాగా బాలీవుడ్ ఆఫర్లు వస్తున్నందున ఆమె ఇప్పుడు మరోసారి రెమ్యూనరేషన్ పెంచినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం మేరకు శ్రీలీల ఏకంగా ఏడు కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు సినిమా హీరోయిన్‌కి రెమ్యూనరేషన్ అంటే చాలా పెద్ద అమౌంట్ అని చెప్పాలి. అయితే బాలీవుడ్ నిర్మాతలు శ్రీలీలకు ఆ మొత్తం ఇవ్వడానికి ఏమాత్రం వెనకాడడం లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆమె రెమ్యూనరేషన్ భారీగా పెంచింది. అయితే ఆమెకు 7 కోట్లు ఇవ్వడానికి తెలుగు నిర్మాతలు ప్రస్తుతానికి సిద్ధంగా లేరు. అందుతున్న సమాచారం మేరకు ఆమె ఇప్పటివరకు రెండున్నర కోట్లు ఒక్కో తెలుగు సినిమాకి తీసుకునేది. పుష్ప సినిమాలో ఐటమ్ సాంగ్ కోసం మూడు కోట్లు తీసుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో అవకాశాలు రావడం మొదలుపెట్టాయి కదా అని, డబ్బులు డిమాండ్ చేసి ఏకంగా ఏడు కోట్లు అడుగుతున్నట్లు తెలుస్తోంది. ఒకవిధంగా అఖిల్ అక్కినేని లెనిన్ సినిమా నుంచి బయటకు వెళ్లిపోవడానికి కూడా ప్రధాన కారణం ఇదే అని అంటున్నారు.

# హిట్ టాక్‌లో కన్నప్ప మూవీ

మంచు విష్ణు హీరోగా నటించిన కన్నప్ప సినిమా ఎట్టకేలకు నిన్న ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. కొన్నిసార్లు వాయిదా పడిన ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి పాజిటివ్ టాక్ సంపాదించింది. సినిమా బాలేదని అనే వాళ్లు ఉన్నా సరే, ఎక్కువ శాతం మాత్రం సినిమా బాగుందని అంటున్నారు. అయితే ఈ సినిమా టీం మాత్రం ఒక ఆసక్తికరమైన పోస్టర్ రిలీజ్ చేయడం చర్చకు తావిస్తోంది. నిజానికి ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ప్రేక్షకులు కూడా థియేటర్లకు వెళ్లి చూడాలనుకుంటున్నారు. చాలామంది చూస్తున్నారు. అయితే ఏకంగా మొదటి రోజే ఇండస్ట్రీ హిట్ కన్నప్ప అంటూ పోస్టర్ రిలీజ్ చేయడంతో ఒక్క రోజులోనే ఇండస్ట్రీ హిట్ స్టేటస్ సాధించిన ఘనత ఈ సినిమాకే దక్కుతుంది అంటూ సోషల్ మీడియాలో కొందరు ట్రోల్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో అప్పటివరకు ఉన్న హిట్ సినిమా




రికార్డులను ఈ సినిమా తిరగరాసి అత్యధిక కలెక్షన్లు రాబడితే దాన్ని ఇండస్ట్రీ హిట్ అని అభివర్ణిస్తారు. కానీ మంచు విష్ణు సినిమా టీం ఏమని ఆలోచించిందో తెలియదు, కానీ ఏకంగా రెండవ రోజు ఇలా రికార్డు స్థాయిలో ఇండస్ట్రీ హిట్ పోస్టర్ రిలీజ్ చేయడం చర్చకు తావిస్తోంది.

# పూర్తిస్థాయి దర్శకత్వం వహించలే..

## అప్పుడు నటనను వదిలేస్తానన్న అమిర్

'సితారే జమీన్ పర్' అంటూ ప్రేక్షకుల ముందుకువచ్చి మనసులను కదిలించారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్. విమర్శకుల ప్రశంసలు అందుకుంటోన్న ఈ సినిమా విజయం తర్వాత ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తనకు నటన అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. అలాగే దర్శకత్వం వైపు వెళ్లకపోవడానికి గల కారణాన్ని వివరించారు. ఆమిర్‌ఖాన్ దర్శకత్వం వహించిన ఏకైక సినిమా 'తారే జమీన్ పర్'. హిట్ టాక్‌ను సొంతం చేసుకొని ఆయనకు పేరు తెచ్చిన ఆ సినిమా తర్వాత ఆయన దర్శకత్వం వహించలేదు. తాజాగా ఈ విషయంపై మాట్లాడుతూ.. 'పూర్తిగా దర్శకుడిగా మారకపోవడానికి ఏకైక కారణం నటనపై నాకున్న ఇష్టమే. ఈ పరిశ్రమలో దర్శకత్వం, నిర్మాణం రెండూ చాలా ఆసక్తికరంగా ఉంటాయి. ఒకవేళ నేను దర్శకత్వం వైపు వెళ్తే నటన బోరింగ్‌గా అనిపిస్తుంది. బోర్ కొట్టిన పనిని నేను చేయలేను. కాబట్టి నటన మానేస్తాను. 'తారే జమీన్




పర్'కు కూడా అనుకోని పరిస్థితుల్లో దర్శకత్వం వహిం చాను. అప్పుడు నేనున్న పరిస్థితులు అలా ప్రేరేపిం చాయి' అని చెప్పారు. ఇక లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తాను నటించేది సూపర్ హీరో సినిమా అని ఆమిర్ తెలిపారు. 'లోకేశ్ ఎంతో ప్రతిభావంతుడు ఆయనతో కలిసి వర్క్ చేసేందుకు ఎదురుచూస్తున్నాను. ఈ చిత్రం సెట్స్ పైకి వెళ్లడానికి సమయం పడుతుంది. నేను రాజ్‌కుమార్ హిరాణీ సినిమా పూర్తిచేశాక ఇందులో నటిస్తాను. వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో దీన్ని ప్రారంభించే అవకాశాలున్నాయి' అని చెప్పారు.

# హరిహరవీరమల్లు ఆలస్యం.

## అభిమానుల్లో అసహనం




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ చిత్రం పై అభిమానులు ఏ స్థాయిలో ఆశలు పెట్టుకున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఆ అంచనాలకు మేకర్స్ అనుగుణంగా స్పందించకపోవడంపై అభిమానుల్లో అసంతృప్తి పెరిగిపోతోంది. ఇప్పటికే చాలా కాలం క్రితమే షూటింగ్ పూర్తి అయినప్పటికీ, చిత్ర బృందం నుంచి సరైన అప్డేట్స్ లేకపోవడం అభిమానులకు తీవ్ర నిరాశ కలిగిస్తోంది. ముఖ్యంగా, ఈ వారం ట్రైలర్‌కు సంబంధించి అప్డేట్ వస్తుందని ప్రకటించినప్పటికీ, అది ఇప్పటివరకు విడుదల కాలేదు. వారం ముగియబోతున్నా కూడా కనీసం ఒక టీజర్, పోస్టర్, గ్లింప్స్ లాంటి ఏదైనా చిన్న హింట్ ఇవ్వకుండా, పూర్తిగా నిశ్శబ్దంగా ఉండిపోవడం వలన ఫ్యాన్స్ నిరాశకు లోనవుతు న్నారు. దీంతో చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా కూడా ప్రమోషన్ పరంగా ఏమీ చేయకపోవడాన్ని అభిమానులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సినిమా రిలీజ్‌ను మళ్లీ మళ్లీ వాయిదా వేయడమే కాదు, ఇప్పుడు ట్రైలర్ అప్డేట్స్ విషయంలో కూడా అజాగ్రత్తగా వ్యవహరించడం అభిమానులకు నిజమైన 'వర్స్ట్ ఎక్స్‌పీరియన్స్'గా మారుతోంది. ఇప్పటికే సినిమా ఎన్నోసారి వాయిదా పడింది. పవన్ కళ్యాణ్ షూటింగ్ పూర్తి చేసినప్పటికీ సినిమా విడుదలపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం, దానికి తోడు తాజా ట్రైలర్ అప్డేట్ విషయంలోనూ స్పష్టత లేకుండా మేకర్స్ వ్యవహరించడం వల్ల ఫ్యాన్స్ ఆగ్రహంగా ఉన్నారు. మొత్తంగా చూస్తే, 'హరిహర వీరమల్లు'పై ఉన్న హైప్‌ను సద్వినియోగం చేసుకోవడంలో చిత్రబృందం పూర్తిగా విఫలమైందని చెప్పాలి. ఎంత భారీ బ్జడెట్, స్టార్ కాస్ట్ ఉన్నా.. ఇలా అప్డేట్‌లు లేకుండా డిజప్పాయింట్ చేయడం అభిమానులకు నిజంగా బాధ కలిగించే విషయం.




# విజ్జూ..నిన్ని గర్వపడేలా చేస్తా

## మైసాపై నటి రష్మిక ఆసక్తిక పోస్ట్

విజయ్ దేవరకొండతో రష్మిక డేటింగ్ అంటూ కొన్నేళ్లుగా రూమర్లు వస్తున్నా వీరు మాత్రం స్పందించ ట్లేదు. ఎప్పటికప్పుడు అడ్డంగా దొరికిపోతూనే ఉన్నారు. తాజాగా రష్మిక చేసిన పోస్టు వీరిద్దరి డేటింగ్ ను కన్ఫర్మ్ చేసేలా ఉంది. రష్మిక తన మైసా సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఈ మూవీకి స్టార్ హీరోలు విషెస్ చెబుతున్నారు. తాజాగా విజయ్ దేవరకొండ కూడా ఆమెకు కంగ్రాట్స్ చెబుతూ విషెస్ చెప్పారు. ఇది అద్భుతంగా ఉంటుంది అని ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ చేశాడు. దానికి రష్మిక విజయ్ దేవరకొండను ఉద్దేశిస్తూ రిప్లై ఇచ్చింది. 'విజ్జూ ఈ సినిమాతో నిన్ను గర్వపడేలా చేస్తానని మాటిస్తున్నా' అంటూ లవ్ ఎమోజీతో రిప్లై ఇచ్చింది. ఆమె చేసిన ఈ పోస్టు కాస్త వైరల్ అవుతోంది. విజయ్ దేవరకొండను విజ్జూ అంటూ పిలవడం అందరికీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఆమె పోస్టు చూసిన వారందరికీ.. ఆమె విజయ్ ను లవ్ చేస్తోందని కన్ఫర్మ్ చేసినట్టే అంటున్నారు. విజయ్ గర్వపడేలా చేయాల్సిన అవసరం ఆమెకు ఏముంది. వీరిద్దరి మధ్య ఏదో ఉంటేనే కదా ఇలాంటి రిప్లై ఇస్తుంది అని అంటున్నారు. ఏదేమైనా రష్మిక, విజయ్ తమ రిలేషన్ ను ప్రకటించకుండా.. చే య్ా ల్స న వ న్ని చేసేస్తున్నారు. ప్రస్తుతం రష్మిక వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇలాంటి టైమ్ లో లేడీ ఓరియెంటెడ్ సినిమాను చేయడం



అందరికీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఈ సినిమాలో వయోలెంటిక్ పాత్రలో రష్మిక నటిస్తున్నట్టు తెలుస్తోంది.



Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana, and Published at H.no 28-891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana. "Editor: MALLE NAGI REDDY, RNI NO. TELTEL/2022/83470 Cell: 9666924232. gmail id: manasakshi.in@gmail.com